జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 12 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 157 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:05 AM , సూర్యాస్తమయం : 06:43 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

### రాహుల్‌కు కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై మరోసారి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైరయ్యారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓటు– చోరీ చేశారన్నారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో మిగతా 2లో..


## పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు

### విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉత్కంఠకు మిగతా 2లో..

## వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

- ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
- తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు
- ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం మిగతా 12లో..

## అండగా రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం

### సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి



హైదరాబాద్,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్–2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్–2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే మిగతా 2లో..

## లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

### ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు

### లోక్‌సభ ముందుకు కొత్త ఆదాయపన్ను చట్టం

### ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) మిగతా 2లో..

## ఆర్మీ జడ్జి అడ్వకేట్ నియామకాల్లో లింగవివక్ష

- కేవలం పురుషులకే అన్న నిబంధనపై ఆగ్రహం
- తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ బ్రాంచి పోస్టుల్లో నియామకాల కోసం అనుసరిస్తున్న 2:1 రిజర్వేషన్ నిష్పత్తి విధానం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. కేవలం పురుషులకే వీటిని రిజర్వ్ చేయడాన్ని సుప్రీం తప్పు పట్టింది. ప్రస్తుత విధానాన్ని అమలు చేయకూడదని తేల్చి చెప్పింది. మహిళలపై మిగతా 2లో..

## డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

### మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

### స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

కరీంనగర్,ఆగస్టు11(ప్రజాజ్యోతి): మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. మిగతా 2లో..



## 14న కరీంనగర్‌లో బీసీ కదనభేరీ

### బీసీల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర

### ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు

కరీంనగర్,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు– చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు మిగతా 2లో..

## సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ బేటీ

### బీసీ రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

హైదరాబాద్,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై మిగతా 2లో..

## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

### రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఈసీ




న్యూఢిల్లీ,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు– కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీ–వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మిగతా 2లో..

## బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

### ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా

గాంధీనగర్,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని మిగతా 2లో..

## పింఛన్ పెంచడమా..? గద్దె దిగిపోవడమా..?

### ప్రభుత్వం తేల్చుకోవాలి: మందకృష్ణ మాదిగ పిలుపు



12లో



# సంపాదకీయం

## ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృథా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలుబాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి.1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

## లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారథ్యంలో



ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

## బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు- బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు- పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు-ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది.
అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమతున్నాయి.

## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

మొదటిపేజీ తరువాయి..

మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే పక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

## డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి..



ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫెస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యుడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

## అండగా రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం

మొదటిపేజీ తరువాయి..

ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు.
178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత.
నిస్సహాయకులకు సేవ చేయడం లక్షయంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్షయాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

## 14న కరీంనగర్‌లో బీసీ కదనభేరీ

మొదటిపేజీ తరువాయి..

అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదనభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్‌ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి ఛైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని చెప్పారు. శాసనమండలిలో పక్ష నేత మధుసూదనచారి మాట్లాడుతూ.. బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు.
ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌ఓ చేర్చడమే ఏ-కై-క మార్గమని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బిసిల సంఖ్యను తక్కువగా చూపారని



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు-కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోక్‌సభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు.
సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శిం చారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది విమ ర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మా త్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. సమావేశంలోఎంఎల్‌సిలు బండ ప్రకాష్, ఎల్. రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, బిసి కమిషన్ మాజీ వకులాభరణం కష్ణమోహన్, జెడ్‌పి మాజీ ఛైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, దావ వసంత, మాజీ ఎంఎల్‌లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్ బాబు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు బండ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కరీంనరగర్ జిల్లా కేంద్రంలోని బిసి కదనభేరి సభ స్థలమైన మహాత్మాజ్యోతిబాపులే మైదానాన్ని నేతలు పరిశీలించారు.

## పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

విద్యాశాఖ తెరదించింది. పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు- వెల్లడించింది. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం జివో జారీ చేసింది. అయితే ఇటీ-వలే ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (కఈఊ÷ు) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తాయి. దీంతో విద్యాశాఖ అధికారులు పునరాలోచనలో పడ్డారు.
దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. దీంతో పాత విధానాన్నే కొనసాగిస్తూ (÷ుషర ఈశె ఊశప) ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత విధానం ప్రకారమే 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు- విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

మొదటిపేజీ తరువాయి..

ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓటర్ చోరీ' జరిగిందంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ మార్చ్‌లో 25 ప్రతిపక్ష పార్టీల నుండి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు.ఈ ర్యాలీపై కెటిఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై రాహుల్ గాంధీని కెటిఆర్ నిలదీశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ చేసింది కూడా ఓటు-చోరీ కాదా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 420 హామీలు 100 రోజుల్లోపు అమలు చేస్తామని చెప్పి గెలిచి.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ఉండటం ఓటు- చోరీ కిందకి రాదా అని మండిపడ్డారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు- చోరీపై పోరాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో మీరు చేసేది ఎంటి అని నిలదీశారు.

## సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ బేటీ

మొదటిపేజీ తరువాయి..

సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

## ఆర్మీ జడ్జి అడ్వకేట్ నియామకాల్లో లింగవివక్ష

మొదటిపేజీ తరువాయి..

పరిమితి పెట్టి ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయకూడదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగి అనే మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వీరిని విధుల్లోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు తీర్పును రిజర్వ్ చేసింది.
తాజాగా ఈ అంశంపై తీర్పు వెలువరించిన సుప్రీం



ధర్మాసనం.. ఆర్మీ ఉన్నతాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ విభాగంలో పురుషులకు 6.. మహిళలకు 3 పోస్టులు కేటాయించాలని నిష్పత్తి పెట్టడం ఏకపక్ష నిర్ణయం. లింగ తటస్థతకు నిజమైన అర్థం.. స్త్రీ, పురుష భేదం లేకుండా అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమే. అంతేగానీ, ఇలా మహిళలకు సీట్లను పరిమితం చేయడం సమానత్వ హక్కును ఉల్లంఘించడమే అవుతుంది. మహిళలపై పరిమితి పెట్టి.. ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయడం సమంజసం కాదని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఇలాంటి విధానాలను అనుసరిస్తే ఏ దేశం భద్రంగా ఉండబోదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇకపై సమానత్వ పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎంపిక పక్రియలో భాగంగా స్త్రీ, పురుష అభ్యర్థుల మెరిట్ జాబితాను బహిర్గతం చేయాలని సూచించింది.

## నులి పురుగుల నివారణపై అవగాహన



**జన్నారం, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) :** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఉమాశ్రీ నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిశుభ్రమైన చేతుల ద్వారా నులి పురుగులు మన శరీరంలోకి చేరుతాయని, దీని ద్వారా వ్యాధి సోకిన తర్వాత చర్మ వ్యాధులు, రక్తహీనత కలగడం వలన పిల్లల్లో ఏకాగ్రత దెబ్బతిని వారి చదువుపై ప్రభావం పడుతుందని వీటన్నింటిని నివారించడానికి ప్రభుత్వం అందించే ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగాలని సూచించారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, వైద్య సిబ్బంది పోచ్చన్న, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తు చివరి తేదీ 13



**జన్నారం, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) :** జూన్ 5 వరకు కొత్త పట్టా పాస్ బుక్ లో వచ్చిన రైతులు ఈ నెల 13వ తేదీ వరకు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సంగీత తెలిపారు. అంతేకాకుండా ఇప్పటివరకు రైతుబీమా చేసుకొని రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలని సూచించారు. రైతు భీమా దరఖాస్తు కోసం దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ ,ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ లు తీసుకొని అప్లై చేసుకోవాలని కోరారు. ఆగస్టు 14 1966 నుండి ఆగస్టు 14 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమా కి అరులని, ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలని తెలిపారు.

## దివ్యాంగ పిల్లలకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు ప్రారంభం




**కాగజ్ నగర్ రూరల్: ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం జిల్లా చింతలమానేపల్లి మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా విభాగం (ఐ.ఈ.ఆర్.సి), ఎంపీపీఎస్ దుబ్బగూడ నందు దివ్యాంగ విద్యార్థుల కోసం ఉచిత ఫిజియోథెరపీ సేవలను సోమవారం నుండి ప్రారంభించినట్లు మండల విద్యాధికారి పాసాల జయరాజు గారు తెలిపారు. ప్రతి నెల నాలుగుసార్లు నిర్వహించనున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ సేవలను మండలంలోని 18 సంవత్సరాల లోపు దివ్యాంగ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఫిజియోథెరపిస్ట్ సునీల్ గారు హాజరై విద్యార్థులకు ప్రత్యక్ష ఫిజియోథెరపీ సేవలు అందించారు. ఈ కార్యక్రమం ఐ.ఈ.ఆర్.పి సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగింది. సిఆర్పీలు రవీంద్రనాథ్, శివరాం, ప్రధానోపాధ్యాయులు కవిత, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పక్షవాతం బాధితురాలికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం




**సిర్పూర్ టౌన్, ఆగస్టు 11, ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని డౌనల్ ఏరియా కు చెందిన స్వర్గీయ కలాం సతీమణి ఎడమ చేయి, ఎడమ కాలికి పక్షవాతం (స్ట్రోక్) రావడంతో ఆమెకు చికిత్స నిమిత్తం షైన్ వెల్ఫేర్ సొసైటీ సిర్పూర్ (టి) ఆధ్వర్యంలో పదివేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడు తూ!మా సంస్థ కులమత భేదం లేకుండా మానవత్వం కోసం పనిచేస్తుందని. ఎవరికైనా కష్టం వచ్చినపుడు,వారు అరుౖలై ఉంటే తప్పకుండా సహాయం అందిస్తామని" తెలిపారు. ఈ కార్యక్రమం లో షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ న్యాయవాది నరహరిపై జరిగిన దాడిని నిరసిస్తూ..

– సిర్పూర్(టీ)లో న్యాయవాదుల విధుల బహిష్కరణ



**సిర్పూర్ టౌన్, ఆగస్టు 11, ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,ఆసిఫాబాద్ కు చెందిన న్యాయవాది నరహరి పై కొంతమంది దాడి చేయడానికి నిరసిస్తూ సిర్పూర్(టి) బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ!

ఆసిఫాబాద్ న్యాయవాది నరహరిపై దాడి చేసిన నేరస్తులను ప్రోత్సహిస్తూ అక్రమంగా నరహరిపై ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టినటువంటి మరియు సమాజాన్ని విడదీయు టకు సహకరిస్తున్న రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ కు సస్పెండ్ చేయాలని సిర్పూర్(టి) బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జనరల్ సెక్రెటరీ గంట కళ్యాణ్, రైస్ అహ్మద్,ఎం.శంకర్రావు,వి. కిషోర్ కుమార్,టి. దయ రాజ్ సింగ్, సిహెచ్ శ్రీనివాస్,జి.గణపతి,డి వామన్ రావు,పి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా

# కస్తూర్బా బాలికల పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ



**లక్ష్మణ చాంద, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో సోమవారం రోజున నేషనల్ డీ వార్మింగ్ డే ను వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ పాల్గొని అల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల్లో నులిపురుగులను నివారించి రక్తహీనత సమస్యను తగ్గించేందుకు ప్రతి ఏడాది నేషనల్ డీ వార్మింగ్ డే ను పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ సెంటర్లు, స్కూళ్లు, కాలేజీల్లో 1 నుంచి 19 ఏండ్ల లోపు విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా మాత్రలను అంద చేస్తారని తెలిపారు. మాత్రలు తీసుకొని విద్యార్థుల కోసం ఆగస్టు 18న మరోసారి మాపప్ డే నిర్వహించి మాత్రలను అందించనున్నారు. అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు క్షేత్ర స్థాయిలో పర్యటించి అందరికీ మాత్రలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ప్రత్యూష, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిని నవిత, మాజీ జెడ్పిటిసి ఓసరాజేశ్వర్, బిట్లింగు రజనీకాంత్ అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చే పట్టాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ – పోలీస్ ప్రజావాణిలో 43 ఫి ర్యాదులు
- నేరుగా స్వీకరించిన జిల్లా ఎస్పీ – వాటిని పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారి





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పట్ల బాధ్య తాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరిస్తూ ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీకి, జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు పెద్ద ఎత్తున తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమ స్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సం బంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలకు సిబ్బందిని కేటా యించి త్వరితగతిన సమస్యలుపరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను విన్నవించిన ఫి ర్యాదులలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, కుటుంబ కలహాల సమస్యలు, భార్యా భర్తల మధ్య గొడవ, తండ్రి కొ డుకుల సమస్యలు, కేసుల పు రోగతి, కేసుల దర్యాప్తు తదుపరివాటిపై సమస్యలను జిల్లా పోలీసు ముఖ్య అధికారికి నే రుగా ఫిర్యాదులను అందించి సమస్యలను విన్న వించుకు న్నారు. సోమవారం దాదాపు 43 మంది ఫిర్యాదుదారులు జిల్లా నలుమూలల నుండి త మ సమస్యలను తెలియ జేశా రు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి నేరుగా సమాచా రం అందించాలనుకునే వారు నేరుగా వాట్సాప్ ద్వారా త మ సందేశాన్ని 8712659973 నెంబర్ కు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని తెలిపారు. ప్రజా ఫి ర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తది తరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి

- అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**మంచిర్యాల, 11, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని, అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు . ప్రజా భవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు పాల్గొన్నారు . సోమవారం డిప్యూటీ సీఎం ప్రజాభవన్‌లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . మానవ వనరులు అతి ముఖ్యమైనవని, అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అభ్యర్థులకు మనోధైర్యం కల్పించేందు కు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని, మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నామని, ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తా మని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్ కి ఎంపికయ్యారన్నారు .ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారని, నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదని, ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పు డు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయ న్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని, మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కూడా మాట్లడారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ, పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ల మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థు లు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని, ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.

**30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరణ.......**కాగా 2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేతలైన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారాలబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు. సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారా యణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ లు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇంకా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, గౌతమ్ పొ ట్రు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతి గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలకు బైక్ ఇస్తే వారిపై వారి తల్లిదండ్రులపై చర్యలు

రోడ్డు ప్రమాదాలతో కొన్ని కుటుంబాలు రోడ్డున పడతాయి తాండూర్ సీఐ దేవయ్య




**తాండూర్ ఆగస్టు 11(ప్రజాజ్యోతి) :** మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే రోడ్డు ప్రమాదాల కు దారి తీస్తాయని రోడ్డు ప్రమాదాల వల్ల కొన్ని కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని తాండూరు సిఐ దేవయ్య అన్నారు. ఆదివారం రోజున తాండూరు సిఐ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఈ మధ్యకాలంలో మైనర్ బాలుర్లు ద్విచక్ర వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని వారి వల్ల ఇంకో కుటుంబం రోడ్డున పడుతుందని మైనర్ ద్విచక్ర వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్ని పత్రాలు ఉన్న వాహనాలు నడపాలని వారన్నారు వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వారిపై చాలాన్లు విధిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాదారం ఎస్సై సౌజన్య పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో 2 కిలోమీటర్ల రోడ్డును శుభ్రపరచుకున్న పాతర్లపాడు గ్రామస్తులు



**ఖానాపూర్ ఆగస్టు 11(ప్రజాజ్యోతి) :** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అన్న చందంగా ఖానాపూర్ మండలంలోని పాతర్లపాడు గ్రామస్తులు సొంత ఖర్చులతో రెండు కిలోమీటర్ల రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి కొత్త తర్లపాడు వరకు రోడ్డు నిర్మించుకున్న సంఘటన ఆది సోమవారల్లో చోటుచేసుకుంది మొదలే వర్షకాలం ఏపిగా పెరిగిన పిచ్చి మొక్కలు తరచూ ప్రమాదాలతో పాటు రోడ్డు వెంట నిలిచిన వర్షపు నీటితో రోగాలున పడి నానా అవస్థలకు గురైరిగిన సందర్భాలను ప్రజలు ఏకమై రోడ్డు ఎలాగైనా బాగు చేసుకోవాలని తలంపుకు వచ్చారు స్వంత జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో పూర్తిగా చదును చేసి రెండు గ్రామాలకు రహదారిని సరిదిద్దుకున్నారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి శేఖర్ రెడ్డి చిన్నబాబు రాకేష్ శేఖర్ సాయిరాం తదితరులు ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు రోడ్డు బాగు చేసుకున్న గ్రామస్తులను అభినందిస్తూ పట్టించుకోని అధికారులను ఆ గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు ఏది ఏమైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనులు చేసుకోవడం అందరికీ అలవాట్లుగా మారితే అధికారుల నాయకుల చుట్టూ తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని పలువురు వ్యాఖ్యానించారు.

## కుంటాల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**కుంటాల, ఆగస్టు11 (ప్రజాజ్యోతి):** కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ శృతి గారు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అనేది పిల్లలలో నులిపురుగుల వ్యాప్తిని నివారించడానికి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడే ఒక కార్యక్రమం. ఈ కార్యక్రమం కింద, కళాశాలలు, పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయబడతాయి అని చెప్పడం జరిగింది. అనంతరం ఈ రోజు దాదాపు 40 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ %ఈజీ%. రాథోడ్ సురేష్, అధ్యాపకులు, బండారి గజేందర్, జాదవ్ ఉమేష్, హరీశ్, ముత్యం, సంగీత, రమ్య పాల్గొన్నారు.

## ఘనంగా భీంపూర్ మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు





**భీంపూర్, ఆగష్టు 10 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ తాజా మాజీ సర్పంచ్ మాడావి లింబాజీ జన్మదినం సందర్బంగా జన్మదిన వేడుకలు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ నివాసం నేరడిగొండ మండల కేంద్రం ఎమ్మెల్యే స్వగృహం0లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కేక్ తినిపిస్తూ శాలువాతో సన్మానించి మాజీ సర్పంచ్ లింబాజీకి జన్మదిన వేడుకలు తెలిపారు. ముందు ముందు ప్రజాసేవలో చురుగ్గా ఉండాలని, స్థానిక ఎన్నికలలో సత్తాచాటలని,బిఆర్ఎస్ పార్టీ బలోప్రేతానికి కృషిచేయాలని, ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. తన జన్మదినం సందర్భంగా మాజీ సర్పంచ్ మడావి లింబాజీ బీంపూర్ అంగన్వాడిలో బ్యాగులు నోటుబుక్కులు పంపిణీ చేశారు. తనకు జన్మదిన తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీంపూర్ మాజీ జడ్పిటిసి కుమ్మ సుధాకర్, మాజీ ఎంపీపీ కుడుమేత సంతోష్, ప్రముఖ న్యాయవాది కేమ శ్రీకాంత్, అఫ్రోజ్, నితిన్,గంగయ్య బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములు కలిగి కొత్త పట్టా పాస్ బుక్కులు వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

– సిర్పూర్ (టి) అగ్రికల్చర్ ఆఫీసర్ గిరిష్





**సిర్పూర్ టౌన్: ఆగస్టు 11, ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)సిర్పూ మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలలో వ్యవసాయ భూములు కలిగి ఉండి కొత్త పట్టా పాసు బుక్కులు వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో గ్రీష్ తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి గ్రీష్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ వరకు పట్టాదారు రైతు మరణిస్తే నామిని కి 5 లక్షల రూపాయలు వస్తాయని అన్నారు. పట్టాదారు ఆధార్ కార్డ్ నామిని ఆధార్ కార్డ్ పట్టా పాస్ బుక్ దరఖాస్తు ఫారం జిరాక్సు తీసుకుని స్వయంగా సిర్పూర్ (టి) వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని అన్నారు. అదేవిధంగా రైతు భీమా చేసుకున్న రైతులు నామిని చనిపోయి ఉంటే నామిని వచ్చుని అన్నారు. ఇది వరకు రైతు భీమా చేసుకున్న రైతులు కానీ నామిని కానీ ఇంటి పేరు మార్చుకున్న లేదా ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్చుకున్న రైతులు రైతు బీమా లో కూడా మార్చుకోగలరని అగ్రికల్చర్ ఆఫీసర్ గిరీష్ అన్నారు.

# స్వార్థంలేని చిన్నన్న.. సేవలో పెద్దన్న..

- పదవులు లేకున్నా ప్రజాసేవలో
- విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు
- పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు సేవా కార్యక్రమాలు
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కల్వకుర్తి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు మన్ననలు పొందుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

**రైతు బిడ్డ సుంకిరెడ్డి**

ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాల్యమంతా చౌదర్పల్లిలోనే గడిచింది. విద్యపై ఆసక్తితో ఆమనగల్, హైదరాబాదులో ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువులు పూర్తి చేసి అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడే వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి పలు సంస్థలు స్థాపించి విజయం సాధించారు.

**పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకే సేవా కార్యక్రమాలు**

విదేశాలలో స్థిరపడి వ్యాపారాలు, విలాసవంతమైన జీవితం వదిలిపెట్టి పుట్టిన ప్రాంతం రుణం తీర్చుకోవాలని తపనతో, నియోజకవర్గంపై ప్రేమతో, ప్రజలే తన కుటుంబంగా భావించి విద్య, వైద్యం,ఉపాధి, ఆలయాల అభివృద్ధి రంగాలలో అమూల్యమైన సేవా కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ప్రజాసేవకుడు సుంకిరెడ్డి. తన తాత సుంకిరెడ్డి సుధాకర్ రెడ్డి పేరుతో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, ఈ ట్రస్ట్ ద్వారా సొంతం ఊరిలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందించారు. తన ఊరి చుట్టూ ఉన్న గ్రామాలకు కూడా వైద్య సేవలు విస్తరించాలని లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ స్థాపించి కల్వకుర్తి నియోజకవర్గంలో పేద ప్రజలకు అవసరమైన అనేక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు.

**ప్రజా సేవే పరమావధి**

పేద ప్రజలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా 24 గంటలు ఉచిత అంబులెన్స్ సేవ ద్వారా 7150 మందికి సేవలందించారు. కంటి వైద్య శిబిరాలు, నిర్వహించి 8256 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. 426 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. పేదరికం వల్ల వైద్య చికిత్స చేసుకోలేని వారికి ఆర్థిక సమస్యలతో అనారోగ్యంతో చనిపోయిన 2800 మందికి ఆర్థిక సహాయం అందజేశారు.

**గ్రామాలు, ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత**

గ్రామాలలో పేద ప్రజలు, రైతన్నలు పంటలు పండక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రైతన్నలకు,పాడి పశువులు కోలిపోయిన రైతులకు, ట్రాన్స్ఫార్మర్లు లేక ఇబ్బంది పడుతున్న చిన్న,సన్నకారు రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. గూడు లేని నిరుపేద ప్రజల సొంతింటి కలను సాకారం చేశాడు. పేదింటి ఆడబిడ్డల పెండ్లిలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామాలలో మౌళిక సౌకర్యాల కల్పనలో భాగంగా గ్రామాలు తండాలలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు గ్రామాల్లో, తండాలలో దేవాలయాల అభివృద్ధికి సహాయం అందించారు గ్రామాలలో అంతరించిపోతున్న గ్రామీణ కలను ప్రోత్సహించారు.

**విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, సొంతంగా జీతాలు చెల్లించి విద్యాలయాలలో విద్యా వాలంటీర్లను నియమించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యనుభ్యసించడం కోసం పేద విద్యార్థులకు లాప్టాప్లను పంపిణీ చేశారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తూ ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపారు. జాబు మేళ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగులకు అండగా నిలబడ్డారు. మహిళ జాబు మేళలతో 200 మందికి పైగా ఉద్యోగాలు కల్పించారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల ద్వారా ఎందరో మహిళలకు శిక్షణ అందించారు. యువత స్వయంకృషితో ఎదగాలని తపనతో స్వయం ఉపాధి కోసం నిరుపేద యువతకు చిరు వ్యాపారాల కోసం ఆర్థిక సాయం అందించారు.

**ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవే**
**ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే**

నా జీవిత లక్ష్యం. భగవంతుని ఆశీస్సులు, ప్రజల అండదండలతో నిరంతరం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల సేవకే నా జీవితం అంకితం.

# దేవాలయంలో భక్తులు అన్నదానం



**దేవరకద్ర ఆగస్టు 11 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామానుజన్ గౌడ్ ప్రభాకర్ సుధా రాణి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వారము భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అని ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వారు పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 43 ఫిర్యాదులు





**గద్వాల ఆగస్టు11(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

- పెండింగ్ లేకుండా చూసుకోవాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయనీ తెలిపారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఆల్బజండాల్ టాబ్లెట్ అందజేత





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 11:** అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం,ఎర్రవల్లి మండల గ్రామాలలో ఎన్ డి డి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరంలోపు పిల్లలందరికీ ఆల్బెండజల్ మాత్రలు అన్ని అంగన్వాడి స్కూల్స్ నందు గవర్నమెంట్ స్కూల్స్ ప్రైవేటు స్కూల్స్ నందు అన్ని పాఠశాలల్లో మాత్రలు వైద్య ఆరోగ్య సిబ్బంది వారు విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక,బిఆర్ఎస్ కే డాక్టర్ రాఘవేంద్ర,ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





**దేవరకద్ర ఆగస్టు 11 ప్రజా జ్యోతి** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అభ్యర్థుల గెలుపు కోసం లక్ష్యంగా పని చేయాలని మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కోరారు. సోమవారం మండల పరిధిలోని మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, అధ్యక్షతన మండల సమన్వయ కమిటీ సమావేశము గద్దె గూడెం మరియు వెంకటయ్య పల్లి గ్రామలలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, మాట్లాడుతూ గద్దె గూడెం మరియు వెంకటయ్య పల్లి గ్రామాలలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి. కోన రాజశేఖర్,సురేందర్ రెడ్డి,ఒన్నడి గోపాల్ , చంద్రమౌళి. కుమ్మరి రాంబాబు. ఉసెనప్ప జైపాల్ రెడ్డి గద్దెగూడెం గ్రామ అధ్యక్షులు జాఫర్, బక్క రాములు, శ్రీను, కె సత్యనారాయణ, చిన్నావుల గోపాల్, ఏ సత్యనారాయణ, ఉప్పుగంటి చెన్నయ్య, ఆవుల రాజు, వెంకటయ్య, పూర్ణిత వెంకటాయపల్లి గ్రామ అధ్యక్షులు వీరేష్, తప్పుడు రవి, రంగయ్య గౌడు, సరితా రెడ్డి, ఆంజనేయులు, సాకలి వెంకటేష్, వడ్ల పాండు, బండ ఆంజనేయులు, ఎర్ర మల్లేష్, కృష్ణయ్య, గొల్ల నాగన్న, జల్లా ఆనంద్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

- ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన పాఠశాల, ప్రధానోపాధ్యాయు డు అనుకలి, శివరాముడు



**చిన్నంబావి, మండలం (ప్రజాజ్యోతి) ఆగస్టు11** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పాఠశాల ,ప్రధానోపాధ్యాయుడు అనుకలి, శివరాముడుసందర్భంగా మాట్లాడుతూ - విద్యార్థులకు,పిల్లల శరీరంలో నులిపురుగులు ఏర్పడటానికి ప్రధాన కారణం మట్టిలో ఆడటం,శరీర శుభ్రత.పాటించకపోవడం.నులి పురుగులు శరీరంలో ఏర్పడితే,ఆకలి తగ్గడం,రక్తహీనత,కడుపులో నొప్పి,పోషకాహార లోపం,ఎదుగుదల తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయి.ఈ విషయంలో విద్యార్థుల తో పాటు వాళ్ళ పేరెంట్స్ కూడా అవగాహన కలిగి ఉండటం అవసరం. ప్రభుత్వం ఆగష్టు11 ఈ విధంగా ప్రతి ఏటా సంవత్సరంలో నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తుంది.అందుకే,ఆయా సందర్భాలలో ఆరోగ్య సిబ్బంది కేవలం ఊళ్ళలోని పిల్లలకే కాకుండా ప్రతి స్కూల్ కి,హాస్టల్ లకు ప్రైవేటు పాఠశాలలు, వచ్చి,వీటికి స%శీ%బ%శీ%దించిన మందులు ఉచితంగా పంపిణీ చేస్తారు.ఆ విధంగా ఇచ్చే మందులను తప్పక ప్రతి విద్యార్థులకు క్రమం తప్పకుండ వాడాలి.అందుకే విద్యార్థులందరు మట్టిలో ఆడకుండా,చక్కటి ఆరోగ్యకర అలవాట్లు,శరీర శుభ్రత పాటిస్తూ నులి పురుగుల బారి నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలి.నేటి బాలలే రేపటి పౌరులు అన్న నినాదం ఎప్పటికి మరువకుండా తగిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు, ఉపాధ్యాయుడు, జి.మధు, ఏఎన్ఎం,జయమ్మ, ఆశా కార్యకర్త, బి.యశోధ తదితరులు పాల్గొన్నారు,

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగష్టు 15వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు ఏర్పాట్లపై బాధ్యతలను అప్పగించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖ చూసుకోవాలని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ప్రోటోకాల్, ముఖ్య అతిథులకు ఆహ్వానం బాధ్యతలను ఆర్డీవోకు అప్పగించారు. బారికేడింగ్, సౌండ్ సిస్టం, వేదిక ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖకు అప్పగించారు. ముఖ్య అతిథి ద్వారా ప్రజలకు ఇచ్చే సందేశానికి సంబంధించి వివరాలను స్పీచ్ కాపీ రూపొందించేందుకు సిపిఓ కు బాధ్యతలను అప్పగించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వేడుకలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం హేయమైన చర్య..!

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** నకిలీ ఓట్ల తొలగింపుపై గళ మెత్తి పూర్తిస్థాయిలో నిరూపించి వాటిని తొలగించాలని నేడు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం హేయమైన చర్య అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో త్రయన మాట్లాడారు. నకిలీ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పది రోజుల క్రితం డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ నిరాధారమని చేతనైతే నిరూపించాలని బీజేపీ ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందన్నారు. అందుకు స్పందించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ముంబైతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్ల జాబితాను వారు బహిర్గతం చేసి నేడు ఢిల్లీలో దొంగ ఓట్లను తొలగించాలంటూ శాంతియుత మార్గం నిరసన చేపట్టగా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఖండించారు. బీసీ వ్యతిరేక పార్టీ అయిన బీజేపీ బీసీ బిల్లుకు ఆమోదం తెలపడం లేదన్నారు. ఇలాంటి అరెస్ట్ లకు రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని ఆయన తెలిపారు. ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బిజెపి అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆయన అన్నారు. గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజాప్రతినిధుల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారు. వచ్చిన వినతులలో ఎక్కువగా అవసరాల కోసమే వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత పది ఏళ్లలో సంవత్సరానికి 50 ఇందిరమ్మ ఇళ్లు, కొన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ఇంత డిమాండ్ ఉండేది కాదని ఎమ్మెల్యే అన్నారు. హైడ్రా పై అవాక్కులు చెవాక్కులు చేసి, కెటిఆర్, హరీష్ రావ్ లు నేడు మాట్లాడడం లేదు ఎందుకని ప్రశ్నించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందనీ, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా, ఆర్టీసీ బస్సుల్లో భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

– రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి వీ.పి. గౌతమ్



**హసన్ పర్తి,ఆగస్టు-11(ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పి. గౌతమ్ సూచించారు. సోమవారం హసన్ పర్తి మండలం మడిపల్లిలో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పీడీ సిద్ధార్థ నాయక్, అధికారులు, ఇంజనీర్లతో కలిసి ఇళ్ల పనులను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు.ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు మంజూరు చేస్తుందని, దశలవారీగా బిల్లుల చెల్లింపుల కోసం నిర్మాణ దశల ఫోటోలు అప్లోడ్ చేయాలని గౌతమ్ సూచించారు.తరువాత నగరంలోని 31వ డివిజన్ న్యూశాయంపేటలోనూ ఇళ్ల నిర్మాణ పనులను గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



**హసన్‌పర్తి, ఆగస్టు 11(ప్రజాజ్యోతి) :** దేశ వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించి, పశుపోషణ–ఆహార పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతు కుటుంబాలను కాపాడాల్సిన అవసరం ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. జయగిరి గ్రామంలో సోమవారం మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సాగుకు అనువైన 50 కోట్ల ఎకరాల్లో కేవలం 35 కోట్ల ఎకరాలే సాగులో ఉన్నాయని, మిగిలిన 15 కోట్ల ఎకరాలను పంట సాగులోకి తెచ్చి భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకురావడానికి రైతు ఉద్యమం కారణమైందని గుర్తుచేస్తూ, స్వామినాథన్, కోనేరు రంగారావు కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. పంటలకు పెట్టుబడికి 50 శాతం అదనంగా గిట్టుబాటు ధర ఇవ్వాలని, ధరల నియంత్రణ నిధికి లక్ష కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు పారిశ్రామికవేత్తలకు ఇచ్చే సౌకర్యాల మాదిరిగా రుణాలు, భూమి, కరెంటు ఇవ్వాలని, సబ్సిడీ విత్తనాలు, ఉచిత కరెంటుతో ఆహార పంటలను ప్రోత్సహించాలన్నారు. రైతు ఆత్మహత్యలను ఆపేందుకు దోపిడీ పాలకులపై పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి, మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి, నాంపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈనెల 20, 21, 22 తేదీల్లో మేడ్చల్ జిల్లా గాజులరామారంలో జరగబోయే పార్టీ నాలుగవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో క్రిమి నివారణ మాత్రల పంపిణీ



**హసన్ పర్తి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో 2 నుంచి 15 ఏళ్ల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థుల పేగుల్లోని హానికర క్రిములను తొలగించి, రక్తహీనత, పోషక లోపాలు నివారించడంలో ఈ మాత్రలు సహాయపడతాయని తెలిపారు. పిల్లల వృద్ధి, శక్తి, ఏకాగ్రత పెరగడానికి ఇవి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయరెడ్డి, సుకన్య, విజయనిర్మల, వెంకటలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ మోశెం, ఇన్‌ఛార్జ్ హెచ్ఎం మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## డెంగ్యూపై విద్యార్థుల అవగాహన కార్యక్రమం

గ్రామాల్లో డెంగ్యూ నివారణ సూచనలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి విషజ్వరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏకేవీఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కళాశాలకు చెందిన ఎం.ఎల్.టి, ఎమ్.పి.హెచ్.డబ్ల్యు, బైపీసీ విభాగాల విద్యార్థులు కొత్తకొండ, గట్టునరసింగాపూర్ గ్రామాల్లో గృహాల వారీగా తిరిగి, ప్రజలకు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కరపత్రాలు పంచిపెట్టడంతో పాటు, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూడాలని, నీటి ట్యాంకులు, బారెల్లు మూతపెట్టాలని, రాత్రివేళలలో దోమల నివారణ కోసం దోమతెరలు, కాయిల్‌లు, లిక్విడ్ వేపర్లు వాడాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం కాపాడుకోవడం అందరి బాధ్యత. చిన్న జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ వంటి ప్రాణాపాయ జ్వరాలను నివారించవచ్చు. విద్యార్థులు సామాజిక సేవలో ముందుండటం సంతోషకరం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుంటి ఓదెలు, సుమన్, జ్యోతి, రాధిక, ప్రియదర్శిని, రజని తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు వారంలోగా పరిష్కారం చూపాలి

- జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్
- 24 గం.లోగా శానిటేషన్ ఫిర్యాదులు పరిష్కారం చేయాలి





**వరంగల్ సిటీ, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి ఫిర్యాదులకు వారంలోగా పరిష్కారం చూపాలని జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా విభాగాల ఉన్నతాధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తూ పెండింగ్ లో ఉండకుండా చూడాలని, 24 గం.లోగా శానిటేషన్ విభాగానికి అందిన ఫిర్యాదులు పరిష్కారం కావాలని, గార్బేజ్ బిన్ లు లిఫ్ట్ చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, వెంటనే అట్టి సమస్య పట్ల దృష్టి సారించాలని అన్నారు. శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విభాగానికి చెందిన ఈ వారంలో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగులో ఉండకుండా వచ్చేవారం లోగా పరిష్కరించబడాలని తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ లో పిచ్చి మొక్కలు చెత్త చెదారం ఉండడం వల్ల వర్షాకాలం నేపథ్యంలో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అలాంటి ప్లాట్ లను శుభ్రం చేసుకునేలా యాజమాన్యాలకు సూచించాలని తెలిపారు. ఈనెల 21వరకు నగరంలో వివిధ ప్రాంతాల్లో బోనాలు పండుగలు జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత ఆలయాల వద్ద ఎలక్ట్రికల్, శానిటేషన్ ఏర్పాట్ల తో పాటు డస్ట్, పారిశుద్ధ్యం నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయం తో పనిచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 23, హెల్త్ %ఇ% సానిటేషన్ 11, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 09, టౌన్ ప్లానింగ్ 44, హార్టికల్చర్ 02, ఎలక్ట్రికల్ 02 మొత్తం 91 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఇన్చార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్, రవీందర్ రాడేకర్, సిహెచ్ఓ లు రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

మోడీ ప్రభుత్వ అభివృద్ధి, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి





**రాయపర్తి ఆగస్టు 11 ప్రజాజ్యోతి :** బిజెపి రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రంలో సోమవారం కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడప గడపకు తీసుకు వెళ్ళాలి. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్' ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి– ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు. ముఖ్యంగా నరేంద్ర మోదీ పాలనలో ప్రధాని సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే 'ఘర్ ఘర్ బిజెపి' ముఖ్య ఉద్దేశమన్నారు. బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ విస్తృత కార్యక్రమమని, ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని, స్థానిక సంస్థల విజయం సాధించడానికి, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యాచరణ అని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళబోతున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి, ప్రధాని మోదీ సందేశం అందించాలనన్నారు. మోదీ మిమ్మల్ని ఆశీర్వదించమని పంపారు" అనే భావనతో ప్రచారం చేపట్టాలని సూచించారు. ఇది కేవలం ఓ ప్రచారం కాదని, ప్రస్తుత కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతి పాలనను ప్రజల్లో బహిర్గతం చేసేలా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను మేల్కొల్పేలా.. ప్రజల నుంచి ఆ పార్టీలపై ధిక్కారం వెల్లువెత్తేలా చేసే ఉద్యమం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తుందని, ఈ వివరాలన్నింటినీ ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మార్పురాలే... బతుకులు మారలే... అనే నినాదంతో నినాదంతో ప్రజల మధ్యలోకి వెళుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, ప్రతి కుటుంబంలో ఓ గోస ఉందని, నిధుల్లేక "తెలంగాణ లో చాలామంది తాజా మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నారని కౌలు రైతుల బాధ వర్ణనాతీతం అన్నారు. బీసీలకు సంబంధించి 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే ఇవ్వాలనీ, ముస్లింలను కలిపి బీసీలకు ద్రోహం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ నాయకత్వంలో గ్రామాలలో ఎలాంటి వివక్షత లేకుండా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరిస్తారని తెలిపారు.. మొక్కలు నాటే కార్యక్రమాల నుంచి మొదలుకొని, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల విస్తరణ వరకు అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. "అంత్యోదయ" లక్ష్యంగా, రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి బియ్యం అందిస్తున్నారు. తాజాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసి రైతు కుటుంబాలను ఆదుకుంటుంది మోదీ ప్రభుత్వమేనన్నారు. "గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం" అనే నినాదంతో ప్రతి గ్రామాన్ని చేరు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్లకొండ రవి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్ మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజుగౌడ్ యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ బిజెపి మండల నాయకులు సురేష్ నాయక్ రసాల రాకేష్ యాదవ్ జక్కుల సందీప్ యాదవ్ నరేష్ రాకేష్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు అరెస్ట్




**భీమదేవరపల్లి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) :** భీమదేవరపల్లి క్రాస్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ సమయంలో వారి వద్ద చేతి గ్లౌజులు, స్పానర్లు, ఇనుప రాడ్లు లభించాయి. విచారణలో నిందితులు బండి కుమార్ (36, సైదాపూర్), బండి సతీష్ (25) గతంలో రామగుండం, కేశవపట్నం మండల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లు దొంగతనం చేసి పగలగొట్టిన కేసులో జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. జైలు నుండి విడుదలైన తర్వాత కూలి పనులు చేస్తూ, మళ్లీ డబ్బు కోసం నేర మార్గం ఎంచుకున్నట్లు తెలిపారు. ఇద్దరూ కలిసి ఎలుకతుర్తి, భీమదేవరపల్లి, వేలేరు, ధర్మ సాగర్, అయినవోలు, చిల్పూరు, అక్కన్నపేట, హుజురాబాద్, కేశవప ట్నం మండల పరిధిలోని గ్రామాల్లో మొత్తం 27 ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంటు మోటార్లను పగలగొట్టి కాపర్ వైర్లు దొంగిలించారని ఒప్పుకున్నారు. ఈ వైర్లు, మోటార్లను ముల్కనూర్‌కు చెందిన రుద్రాక్ష తిరుపతికి విక్రయించి వచ్చిన డబ్బును వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేశారని తెలిపారు. సోమవారం పోలీసులు రుద్రాక్ష తిరుపతి వద్ద దొంగిలించిన కాపర్ వైర్లు, అల్యూమినియం వైర్లు, కరెంటు మోటార్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 250 కిలోల కాపర్ వైరు, కరెంటు మోటార్, టీవీ ఎక్సెల్ బండి, చేతి గ్లౌజులు, స్పానర్లు, స్క్రూ డ్రైవర్లు, ఇనుప రాడ్లు స్వాధీనం చేసుకున్నట్లు కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. వీరిపై తొమ్మిది పోలీస్ స్టేషన్ల పరిధిలో 21 కేసులు నమోదైనట్లు తెలిపారు. వీరి పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, కానిస్టేబుల్స్ మోహన్ బాబు, రమేష్, కలీం, సదానందం, నాగేశ్వరరావును ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.

# మరిపెడ హైస్కూల్‌లో నులిపురుగుల నివారణ దినోత్సవం



**మరిపెడ,ఆగస్టు11(ప్రజాజ్యోతి) :** ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల (పేగు పురుగు) నిర్మూలనా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో మరిపెడ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది చే పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగింది. మాత్ర నేరుగా మింగరాదని, చప్పరించాలని లేదా బాగా నమిలి మింగాలి అని చెప్పారు.11వ తేదీన అందుబాటులో లేని వారికి 18న కూడా పంపిణీ చేస్తామని అన్నారు. ఈ మేరకు పాఠశాలలో ఆల్బెండజోల్ ప్రాధాన్యాన్ని తెలిపే కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. కడుపులో నులిపురుగులతో పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారు.వాటిని దూరం చేసి చిన్నారులు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పాటిస్తున్నారు.అపరిశుభ్ర వాతావరణం,మురుగు కాలువులు, నిలువ నీరు,జంతువుల మలం తదితర వాటి వల్ల నులిపురుగుల వ్యాప్తి జరుగుతుంది. నిల్వ ఉన్న, చెడిపోయిన ఆహారం,సరిగ్గా ఉడకని మాంసం వంటివి కూడా నులిపురుగుల వ్యాప్తికి కారణమవుతున్నాయి. తీపి, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకున్నా, మలబద్ధకం ఉన్నా నులి పురుగులు తయారవుతాయి.పిల్లలు మట్టిలో అడుకున్నప్పుడు గోళ్లలో మట్టి ఉండిపోతుంది.చేతులను నోట్లో పెట్టుకోవడం,కడగకుండా భోజనం చేయడం వంటి కారణాలతోనూ నులిపురుగులు సోకుతాయని అన్నారు.కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.పిల్లలకు దీనిపై అవగాహన కల్పించాలి.చేతి గోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి.గోళ్లలో మట్టి లేకుండా చూసుకోవాలి.పాదరక్షలు ధరించాలి. అప్పుడే తయారు చేసిన వేడి ఆహారం తీసుకోవాలి.పిల్లలకు తీపి పదార్థాలు,చాక్లెట్లు,మలబద్ధ కానికి కారణమయ్యే మైదా పిండి వంటలు బాగా తగ్గించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ మరియు సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం జనార్ధన చారి, దేవుల,శ్రీశైలం, ప్రకాష్, ప్రసాదరావు, రమేష్ రెడ్డి, లెనిన్, బాబురావు,సారయ్య, జహీదా, సురేష్, రాజకుమారి,అనిత, సుధ, మంజుశ్రీ, పద్మ, శంకర్, వైద్య సిబ్బంది నర్సు బాయ్, శ్రీదేవి, శోభ, అనసూర్య, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



**మరిపెడ, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) :** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో మరిపెడ మండలంలో ఉన్నా అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు %ఇ% రెసి డెన్సీ పాఠశాలలో, ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలలో ఆల్బండాజోలు టాబ్లెట్ వెయ్యడం జరిగింది. 20862 మంది పిల్లల కు గాను 19214 మందికి పంపిణి చేయడం జరిగిందని గుగులోతు రవి తెలిపారు.ఆబ్సెంట్ అయినా పిల్లలకు మరల ఆగష్టు 18వ తారీకు వెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అనిత దేవి, వైద్య సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు



**హసన్ పర్తి, ఆగస్టు-11(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం సీతానాగారం గ్రామ మాజీ యూత్ అధ్యక్షుడు సోనబోయిన ప్రశాంత్ యాదవ్, బోయినీ నరేష్ యాదవ్, సాయి రామ్‌తో పాటు పది మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. సీతానాగారం గ్రామ అధ్యక్షుడు కూకట్ల రమేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.

## పరకాలలో నూలి పురుగుల దినోత్సవం

ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**పరకాల, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి) :** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పరకాల మండలం, నడికూడా మండలం వైద్యాధికారి డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో పరకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్లెట్లు పంపిణీ కార్య క్రమానికి యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు పంపిణి చేశారు. వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆగస్టు 11 వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బండాజోలు మాత్ర వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్ పి డాక్టర్ మాధవి, వైద్యసిబ్బంది రాజు కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారిహెల్త్ సూపర్ వైసర్, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏ.యన్.యం.లు, ఆశాలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి వార్త కథనానికి స్పందన

- గ్రామపంచాయతీ బోరు నీటిని ల్యాబ్ టెస్టింగ్ పంపిన జి.పీ అధికారులు.
- బోరు పైపుల చుట్టూ చేరిన ఫంగస్ను(నాచు)తొలగించడానికి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేయించారు



**రాయపర్తి ఆగస్టు 11 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎదురుగా హనుమాన్ గుడి పక్కన ఉన్న త్రాగునీటి బోరు నుండి విడుదలవుతున్న నీటిలో ఫంగస్ చేరి చర్మవ్యాధులు తున్నాయి అనే కథనంతో ఈనెల 9న ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురించబడిన త్రాగునీటితో చర్మ రోగాలు శీర్షికతో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులుహూటా హుటిన త్రాగునీటి బోరుల నీటిని ల్యాబ్ కు తరలించి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది. గ్రామపంచాయతీ అధికారులు బోరు వేసిన ప్రదేశంలో బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేసిన సిబ్బంది పరీక్షల అనంతరం స్వచ్ఛమైన నీటిని అందించి ప్రజలకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలుపుతున్న అధికారులు. నీటిని ల్యాప్ పంపి టెస్టింగ్ చేయించడంతో ఊపిరి పీల్చుకుంటున్న గ్రామ ప్రజలు ఇప్పటికైనా స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని, బోరు నీటికి బదులు మిషన్ భగీరథ పైపుల ద్వారా నీటిని అందించాలని ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నరూ.

## మేడపల్లిలో కంటమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శుభారంభం



**నల్లబెల్లి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) :** గ్రామాలలో భక్తుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అవసరాలను తీర్చే కేంద్రాలుగా ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని గౌడ సంఘం అధ్యక్షుడు చింత నూరి సూర్యనారాయణ అభిప్రాయపడ్డారు సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో కంటమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఏకాభిప్రాయంతో ఆలయ నిర్మాణానికి నిధులు సౌకర్యాలు సమకూర్చడానికి ప్రయత్నిస్తామని తెలిపారు ఆలయాలు గ్రామాల ఆధ్యాత్మిక కేంద్రమే కాక సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడపల్లి రాంపూర్ మాజీ సర్పంచులు లావుడియా తిరుపతి, చింతపట్ల సురేష్ పాల్గొని, భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో భాగమయ్యారు స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, యువత ఉత్సాహంగా పాల్గొని ఆలయ నిర్మాణానికి అశీర్వాదాలు అందించారు.

## జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### హుజూర్ నగర్ సిఐ చరమందరాజు

### ఆలయ ప్రాంగణాలలో రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక ఫ్లెక్సీలకు అనుమతి లేదు

### జాతరలో డిజేల నిర్వహణకు పూర్తి నిషేదం

హుజూర్ నగర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి): పట్టణంలో త్వరలో జరగనున్న ముత్యాలమ్మ జాతర ప్రశాంత వాతావరణం లో జరుపుకోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని సిఐ చరమందరాజు కోరారు.సోమవారం స్థానిక సిఐ కార్యాలయంలో



ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 17,18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర 21 వ తేదీన జరగనున్న కనదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..గత ఏడాది మాదిరిగా ప్రణాళిక బద్ధంగా జాతర నిర్వహించాలని సూచించారు..అదే విధంగా రెండు ముత్యాలమ్మ ఆలయాలు ,కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక సంబందింత ఫ్లెక్సీలు పెట్టరాదని తెలిపారు.జాతరలో డిజేలకు అనుమతి లేదని అన్నారు.జాతర కావలసిన బందోబస్తును ఏర్పాటు చేస్తామని కమిటి సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,కంచర్ల అరవింద్ రెడ్డి,పశ్య శ్రీనివాస్ రెడ్డి,బెల్లంకొండ అమర్,పండ్ల నాగరాజు, తండు సాయిరాం గౌడ్, ప్రసాద్ గౌడ్, పేర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతోనే ఆరోగ్యం

గరిడేపల్లి,ఆగస్టు 11(ప్రజా జ్యోతి): పిల్లల్లో నులిపురుగుల నివారణతో ఆరోగ్యం సాధ్యమని అప్పన్నపేట పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డా,అఖిల్ కిషోర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రక్తహీనత ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి,వికారం, వాంతులు, విరోచనాలు,బరువు తగ్గటం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. అల్బండజోల్ మాత్రలు మింగడం ద్వారా పైన పేర్కొన్న అన్ని అనారోగ్య సమస్యలు తగ్గు తాయన్నారు.1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు ప్రతి ఒక్కరు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలన్నారు.55 మంది విద్యార్థులకు అల్బండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు.పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నా రు.ఈ కార్యక్రమంలో కల్మల్ చెరువు మెడికల్ ఆఫీసర్ డా,మాధవ్ కుమార్,ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు,ఎన్ఎం విజయ లలిత,ఆశ వర్కర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి

### యాదాద్రి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ

భువనగిరి,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నేతలు పనిచేయాలి.యాదాద్రి భువనగిరి జిల్లా లో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం.స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా, సోమవారం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ దివ్య విచేయడం జరిగింది.నీలం పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర,మహిళా



కాంగ్రెస్ అధ్యక్షు రాలు సునీత రావు,ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి మరియు,మండల,గ్రామ బ్లాక్.బూత్ కమి కమటీలు వేయాలని పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న,విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థలలో,50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసనసభలో మరియు పార్లమెంటులో 30% శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం,చేయాలని కోరారు జిల్లాలో నామినేట్ పదవుల్లో 50% పదవులు మహిళలకు కేటాయించాలని మహిళా కాంగ్రెస్లో కష్టపడ్డ మహిళా నేతలను,గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తా నని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కవిత వనజ రెడ్డి జయబ్లాక్ అద్యక్షులు స్వరూప రాణి మాధవి మండల అధ్యక్షులు సమావే శంలో జిల్లా,పి రజిత దీప ఎన్ రేణుక.స్వాతి,అనిత చింతకిది రేణుక భానుమతి జ్యోతి మండల కమిటీలు బ్లాక్ కమిటీలు పట్టణ కమిటీలు బూత్ కమిటీల మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పెంచడమా..? గద్దె దిగిపోవడమా..?ప్రభుత్వం తేల్చుకోవాలి

- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం
- ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమైన ప్రతిపక్ష పార్టీలు
- ఆకలి కేకల పోరాట ఫలితమే ఆరు కిలోల బియ్యం
- ప్రతిపక్ష పాత్రలో పార్టీల అసమర్థత కనిపిస్తుంది
- పింఛన్ పెంచాల్సినోడు పెంచడు.. అడగాల్సినోడు అడుగడు
- ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడం కోసమే సెప్టెంబర్ 3 న చేయూత పింఛన్ దారుల మహా గర్జన
- మహా గర్జన సభను విజయవంతం చేయండి: మందకృష్ణ మాదిగ పిలుపు

తుంగతుర్తి, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెంచుతామన్న పింఛన్ పెంచకుండా కాలయాపన చేస్తుందని సామాజిక ఉద్యమనేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో వికలాంగుల హక్కుల పోరాట





సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన మహగర్జన సన్నహక సభలో పాల్గొని మాట్లాడారు.తమకు ఓటేస్తే అధికారంలోకి రాగానే వికలాంగులకు పెన్షన్ రూ.6వేలు, ఇతరులకు రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. పెన్షన్ పెంచడమా..? గద్ద దిగిపోవడమా... రేవంత్ రెడ్డి ప్రభుత్వం తేల్చుకోవాలని మందకృష్ణ మాదిగ అల్టిమేటమ్ జారీ చేశారు. నాడు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆకలి కేకల పోరాట ఫలితమే 6 కిలోల సన్నబియమని అన్నారు.ప్రభుత్వ పింఛన్ పై జీవించే పేద ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం చేసే ప్రతిపక్ష నాయకులు కనీసం అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్‌లో రెస్ట్ తీసుకుంటున్నారన్నారనీ ఎద్దేవ చేశారు. రేవంత్ సర్కార్ పూర్తిగా లేనోని పొట్టను కొట్టి ఉన్నోడికి పెడుతుందని, అందాల పోటీలకు అడ్డగోలుగా వందల కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. పేద ప్రజలకు పెంచాల్సిన పింఛన్ ను పెంచాల్సినోడు పెంచడు.. అడగాల్సినోడు అడుగడని ఎద్దేవా చేశారు. ప్రజలు కేసిఆర్‌కు ప్రతిపక్ష నాయకుడి హోదా కల్పిస్తే దానిని సక్రమంగా నిర్వర్తించకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడంలో నెంబర్ వన్ మోసగాడు రేవంత్‌రెడ్డి అయితే, ప్రతిపక్ష నాయకుడై ప్రజా సమస్యలను గాలికొదిలేసిన నెంబర్ వన్ మోసగాడు కేసిఆర్ అని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడం కోసం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల ఆసరా పెన్షన్స్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 3వ తేదిన హైద్రాబాద్ నిర్వహించే భారీ బహిరంగసభకు ప్రతిఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి హెచ్ జిల్లా ఇన్చార్జి గద్దం ఖాసీం, ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబు, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాదిగ, మండల ఇన్చార్జి కొండగడప శ్రీనివాస్ మాదిగ, వికలాంగుల రాష్ట్ర నాయకులు గుండాల కొమరయ్య, బడే సాబ్, పులుసు సరిత, జయమ్మ, వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్. నిర్మాణం వెంటనే ఆపాలి

- ఎస్సారెస్పీ కాల్వ ల ద్వారా కాళేశ్వరం నీళ్లు తుంగతుర్తి కి ఇవ్వాలి
- గోదావరి.. కృష్ణ.. జలాల్లో తెలంగాణ వాటా కాపాడాలి
- కన్నెపల్లి వద్ద మోటార్లను వెంటనే నడపాలి
- బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య
- బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన దీక్ష

తుంగతుర్తి, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి): కాళేశ్వరం వద్ద కన్నెపల్లి మోటార్లను నడిపి పారుతున్న గోదావరి నీళ్లను ఎస్సారెస్పీ కాలువల ద్వారా తుంగతుర్తి కి ఇవ్వాలనీ బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మూర్తి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి బనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ లో గోదావరి పై అక్రమంగా నిర్మిస్తున్న బనక చర్ల ప్రాజెక్ట్ ను వెంటనే ఆపే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెర్యలు చేపట్టి కృష్ణ,గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడాలన్నారు.





తుంగతుర్తి ప్రాంతం లో సకాలంలో సరియైన వర్షాలు కురువక పోవడంతో చెరువులు,కుంటలు, పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయి రైతంగాం ఇబ్బందులకు పడుతూ అప్పుల పాలైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసం జరిగిందని అన్ని వర్గాల ప్రజలు వాపోతున్నారని అన్నారు. ముఖ్య మంత్రి ఎన్ని ఉపాయాలు పన్నిన ప్రజలు నమ్మే స్థితి లో లేరనిఅన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు దొంగరి శ్రీనివాస్,తునికి సాయిలు, గాజుల యాదగిరి, యాకు నాయక్, కొండగడుపుల నాగయ్య, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మి,కడారి దాసు, మట్టిపెల్లి వెంకట్,గోపగాని రమేష్, ఆకారపు భాస్కర్,దూదిగాని లింగయ్య,బర్ల సోమన్న, చింతకుంట్ల మనోజ్, బూక్య ధర్మ, దశరద నాయక్,పూర్ణ నాయక్,బోయిని భాస్కర్, గోపగాని వెంకన్న, శంకర్ నాయక్,కళ్యాణ్,పోలేపాక పరమేష్,కేశవరెడ్డి,తూం బిక్షం, జటంగి రవి,వెంకట్ నర్సు,చింతకుంట్ల సురేష్, షేక్ జానీ తో పాటు అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు

- మంత్రి పదవి ఇవ్వనందుకు 1000 కోట్లు సీఎంను అడిగిన ఇస్తారు కదా
- నిలకడ లేని రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడు అలాగే మాట్లాడుతాడు
- నాకు ఏఐసీసీ నేతలు మునుగోడు టికెట్ ఇస్తామని లెటర్ ఇచ్చారు కానీ టికెట్ మీకు ఇచ్చారు కదా
- ఓ టీవీ ఇంటర్వ్యూలో కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి వ్యాఖ్యలు
- రాజగోపాల్ రెడ్డి పై చలమల్ల కృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేతల మండిపాటు
- తక్షణం రాజగోపాల్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 11(ప్రజాజ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి



రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస నియోజకవర్గం అభివృద్ధిపై లేదని మరో కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి వ్యాఖ్యానించడని సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరంటోతు శ్రీనివాస్ నాయక్ విమర్శించారు. ఇటీవల ఓ టీవీ ఇంటర్వ్యూలో చలమల్ల కృష్ణారెడ్డిని విలేకరి అడిగిన ప్రశ్నలకు బదులుగా ఆయన రాజీనామా చేస్తానంటూ రాజగోపాల్ రెడ్డి బెదిరిస్తాడే తప్ప చేయడన్నారు. తనకు కూడా రాజగోపాల్ రెడ్డి బిజెపిలోకి వెళ్లినప్పుడు మునుగోడు టికెట్టు ఇస్తామని ఐదుగురు ఎఐసిసి నాయకులు లెటర్ ఇచ్చారు అయినా టికెట్ నాకు కాకుండా మీకు ఇచ్చారు కదా అని అని గుర్తు చేశారు. మంత్రి పదవి ఇవ్వనందుకు ముఖ్యమంత్రి దగ్గర కూర్చొని మునుగోడు అభివృద్ధికి 1000 కోట్లు అడిగిన ఇస్తారు కదా అని సూచించారు. అధికారులతో రాజగోపాల్ రెడ్డి తరచూ సమీక్షలు చేస్తున్నారు తప్ప నిధుల కోసం ముఖ్యమంత్రిని, మంత్రులను అడగడం లేదన్నారు. అధికారులు ఏం చేస్తారని రాజగోపాల్ రెడ్డి వెళ్లి అడిగితే నిధులు ఇస్తారు అని వివరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలకడ లేని వ్యక్తి అని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేద ని రాజగోపాల్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి పదవి లేకుండా మునుగోడు అభివృద్ధికి అవసరమైన నిధులు ఎన్ని అయినా తెచ్చుకోవచ్చునని ఆ ఇంటర్వ్యూలో చలమల కృష్ణారెడ్డి సూచించారు. ఈ వ్యాఖ్యలపై సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. చలమల్ల కృష్ణారెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజగోపాల్ రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని పట్టించుకోకుండా చలమల కృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి అయింది కాదని వారు తప్పు పట్టారు. వెంటనే కృష్ణారెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కరంటోత్ బిక్షపతి నాయక్, మాజీ సర్పంచ్ లు దోనూరు జైపాల్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కడి చంద్రారెడ్డి, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపుల రూటే సపరేటు...


### అధికారులు వస్తున్నారంటే... మూసివేతే

### అధికారులను మచ్చిక చేసుకుంటున్న వైనం

తుంగతుర్తి, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ఎరువుల విత్తనాల షాపు తనిఖీలకు అధికారులు వస్తున్నారంటే ఏదో ఒక వంకతో అకస్మాత్తుగా షాపు మూసి వేస్తున్నారు.తనిఖీలకు అధికారులు వస్తున్నారని సమాచారం ముందుగానే తెలుసుకొని షాపులను మూసి వేస్తుండడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల రూటే సపరేట్ గా మారింది.గత నాలుగు నెలల క్రితం జిల్లా నుంచి విజిలెన్స్ అధికారులు తనిఖీలకు వస్తున్నారని సమాచారం ముందుగానే తెలుసుకున్న ఓ వ్యాపారీ తన షాప్ మూసి వేశాడు. గత మూడు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ తుంగతుర్తిలో ఆకస్మిక తనిఖీలకు వస్తున్నారని సమాచారం కూడా తెలుసుకొని ఆ వ్యాపారి మూసివేయడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు వస్తున్నారని సమాచారం రాగానే అప్పటివరకు నడుస్తున్న దుకాణం అకస్మాత్తుగా మూసివేయడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. అధికారులు వస్తున్నారని సమాచారం రాగానే ఆ సదర్ వ్యాపారి తమ ఎరువుల దుకాణాన్ని ఎందుకు మూసి వేస్తున్నాడని తోటి వ్యాపారులు గుసగుసలు వినిపిస్తున్నాయి. షాపులో ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు విత్తనాలు లేకపోవడం వల్లనే కాకుండా గుర్తింపు లేని బయో మందులు కూడా అమ్ముతున్నాడని గతంలోనే ఆ వ్యాపారిపై అనే ఆరోపణలు వచ్చాయి. ఎరువుల బస్తాల పై కూడా ఎలాంటి ఎమ్మార్పీ రేటు లేకుండా ఎరువుల బస్తాలు కూడా అన్నాడని అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయి ఆ సదర్ వ్యాపారి భయపడి అధికారులు వచ్చిన రోజునే మూసివేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. మండల వ్యవసాయ అధికారులు నామమాత్రంగా అట్టి షాపును తనిఖీలు చేస్తున్నారని విమర్శలు వెలుతున్నాయి. అట్టి షాపు దుకాణం ముందు స్టాక్ నిల్వ ధరల పట్టిక. రిజిస్టర్లు రికార్డులు అవేమి అమలు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు షాపులను పర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఎరువుల షాపులో యజమానులు అవసరం లేని బయో మందులను రైతులకు అంత కదుతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. అంతేగాక ఏరియా బస్తాలు నిల్వ చేసుకుని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కో బస్తాకు 100 నుండి 150 రూపాయల పెంచి గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్నారని ఇవన్నీ వ్యవసాయ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు ఎరువుల షాపులను తనిఖీ చేసి గుర్తింపు లేని మందులను అరికట్టి రైతులను కాపాడవలసిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉందని రైతులు భావిస్తున్నారు.

## పోచంపల్లిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 11(ప్రజాజ్యోతి) జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని సోమవారం రోజున మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,



జూనియర్ కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరముల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రల పంపిణీ కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాయి శోభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి నుండి రెండు సంవత్సరల వరకు అరమాత్ర నమిలి మింగించవలెను. రెండు సంవత్సరముల నుండి 19 సంవత్సరాల వరకు ఒక మాత్ర ఆల్బెండజోల్ నమిలి మింగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి సూపర్వైజర్లు అరుంధతి, శ్రీదేవి, శ్రీనివాస్, డాక్టర్.రంజిత్ కుమార్ ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు, లత, జానకి, సుమతి, అనురాద, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 11.(ప్రజాజ్యోతి) సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీల ను స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 63 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కలెక్టరేట్ ఏవో మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నులిపురుగుల నివారణకు 19 సంవత్సరాల లోపు

## ప్రతిఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 11.(ప్రజాజ్యోతి) సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం 2025 సంవత్సరంకు కామారెడ్డి జిల్లాలో అన్ని పాఠశాలల లో మరియు అంగన్వాడీ పాఠశాల లలో, ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) లను వేశారు, నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలం దేవునిపల్లిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరూ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకుని నులిపురుగుల వల్ల సంభవించు రక్తహీనత, ఆకలిలేమి, మానసిక మరియు ఆరోగ్య పరంగా ఎదుగుదల వంటి వ్యాధుల నుండి దూరంగా ఉండి విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఒకటి నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలందరూ ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు, సోమవారం నులి పురుగుల నివారణ మాత్రలు వేయించుకొని వారు ఈ నెల ఆగస్టు 18 వ తారీఖున వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి చంద్రశేఖర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రాజు జిల్లా విద్యా శాఖ అధికారి, ప్రభు కిరణ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ,డాక్టర్ విద్యా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి , మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాస కొత్తూరులో భూమి పూజ







కమ్మర్ పల్లి ఆగస్టు 11,ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండలం హాసకోతూర్ గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ప్రత్యేక చొరవతో హెచ్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన వడ్డెర సంఘ భవన కాంపౌండ్ వాల్ ఐదు లక్షలు, పద్మశాలి సంఘ భవన కాంపౌండ్ వాల్, మూడు లక్షలు మరియు ప్రైమరీ స్కూల్లో కిచెన్ షెడ్ నిర్మాణానికి మూడు లక్షలు మంజూరు కావడం తో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య భూమి పూజ చేశారు. ఈ ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకట రవి మరియు కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిన ప్రవీణ్ గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్ కాంగ్రెస్ నాయకులు బుచ్చి మల్లయ్య ఏనుగు మనోహర్ ఎడ్ల శ్రీకాంత్ రెడ్డి సృజన్ మండపల్లి మహేందర్ మోదిని శ్రీధర్ రాజేందర్ రాజేశ్వర్ మేడ రమేష్ పురుషోత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మందుల పంపిణీ





సిరికొండ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలోని గల ఆదర్శ పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా వైద్య అధికారి తుకారాం రాథోడ్ విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. శరీర అభివృద్ధి, మానసిక వికాసం ఉండదు అని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల మాత్రలు వేయడం జరుగుతుందని అన్నారు.1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో మాత్రలు ఇవ్వబడతాయి. ఆల్బెండజోల్ మాత్రను నలిమి మింగేలా చూసుకోవాలి. 1 నుండి 5 సంవత్సరాల పిల్లలు బడి బయట ఉన్న పిల్లలు కౌమార దశలో ఉన్నవారు. మీ బిడ్డ సమీపంలోని అంగన్వాడి కేంద్రానికి వెళ్లి అంగనివాడి కార్యకర్త అందించే ఆల్బెండజోల్ మాత్రను నలిమి మింగేలా చూసుకోవాలి అని అన్నారు. 1 నుండి 2 సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్రను చూర్ణం చేసి అందించాలి. 2నుండి3 సంవత్సరాల వయసున్న పిల్లలకు పూర్తి ఆల్బెండ జోల్ మాత్రను చూర్ణం చేసి పరిశుభ్రమైన తాగు నీటితో అందించాలి.3 సంవత్సరాల కంటే ఎక్కువ వయసున్న పిల్లలు ఆల్బెండజోల్ మాత్రను సరిగ్గా నలిమి. పరిశుభ్రమైన తాగునీటితో లింగాలని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రను ఇంటికి ఇవ్వరాదు. మరిన్ని వివరాలకు మీ ఆరోగ్య కార్యకర్త అంగన్వాడి కార్యకర్తలను సంప్రదించి అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగోరావు, వైద్యాధికారి అరవింద్, తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు, ఎంపీడీవో కె.ఆర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

– ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి ఆగస్ట్ 11 విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు.పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన ఆయనకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ,వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సమస్యలు,మౌలిక సదుపాయాల గురించి ప్రిన్సిపాల్ సునీత, సిబ్బందితో చర్చించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తోందని,దీనిలో భాగంగా విద్యార్థులపై ఖర్చు పెట్టే ప్రతి పైసా అది ఖర్చు కాదు రేపటి బంగారు తెలంగాణకు పెట్టుబడి లాంటిదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యకు రాష్ట్ర బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.విద్యా వ్యవస్థలో మార్పుకు శ్రీకారం చుట్టాలని ఉద్దేశ్యంతో విద్యా కమీషన్ ఏర్పాటు, అంగన్వాడీలను ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చడం, గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు 40% కాస్మోటిక్ చార్జీలు 200% పెంచడం జరిగిందని వివరించారు.కేవలం వసతులు కల్పించడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని అన్నారు.పారదర్శకంగా టీచర్స్ బదిలీలను కూడా నిర్వహించి విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.గతంలో చాలిచాలని బడ్జెట్ తో విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన భోజనం అందించలేదని, అరటి పండు ఇస్తే గుడ్డు ఇవ్వలేదు, గుడ్డు ఇస్తే పాలు ఇవ్వలేదు ఇలా ఎదో ఒక రకంగా మెనులో కోత విధించేవారని, ఇవ్వన్నీ గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకలి కడుపుతో విద్యార్థుల ఎదుగుదలకు చదువుకు నష్టం వాటిల్లుతుందని, గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రిన్సిపాల్ సునీత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి నాయకులు మోహన్ నాగిరెడ్డి, శమప్ప,మల్లప్ప పటేల్, హైమద్ సంజీవ్, నాగు,ప్రకాష్ తదితరుల పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

– కాంగ్రెస్ పార్టీ గరిబోల పార్టీ – అధికారులు సమన్వయంతో పనిచేయాలి – ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 11 అన్ని వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు.పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డులు, సీఎం సహాయనిధి,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు మాట్లాడుతూ..పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే గొప్ప సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని తెలిపారు.కొత్త రేషన్ కార్డుల కోసం పేదవాడికి పదేళ్ల ఎదురు చూపులు నేడు ప్రజా ప్రభుత్వంలో ఫలించాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించామని అన్నారు.ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం అందిస్తుండడంతో పేదలందరూ కడుపు నిండా అన్నం తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు.సన్నబియ్యం పంపిణీతో రాష్ట్రంలో రేషన్ షాపులు సరికొత్త సందడి సంతరించుకున్నాయన్నారు. ఇదీ పేదల సంక్షేమం పట్ల ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు.రేషన్ కార్డు అంటే ఆహార భద్రతే కాదు,అది పేదవాడి ఆత్మ గౌరవమని అన్నారు.నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసి, సన్నబియ్యం అందిస్తూ ప్రజా ప్రభుత్వం పేదవాడి ఆత్మగౌరవాన్ని మరింత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు.అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఎవరైనా ఉన్నా, రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఇంతటితో ఆగిపోలేదని, ఎవరూ ఆందోళన చెందొద్దని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలు తీర్చడంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రిన్సిపల్ సునీత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహెందర్ రెడ్డి నాయకులు చిప్ప మోహన్, నాగిరెడ్డి,శమప్ప పటేల్, హైమద్, సంజీవ్, పండరి,నారాయణ, శ్రీనివాస్, నాగు, ప్రకాష్ తదితరుల పాల్గొన్నారు.

## నాగపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు



కమ్మర్ పల్లి ఆగస్టు 11,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలంలోని నాగపూర్ గ్రామపంచాయతీ పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పనులను పరిశీలించి నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా నిర్మాణం నాకు ఇల్లుకు ముగ్గులు పోయించి నట్లు తెపిపారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కే.సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ పాఠశాలలో

## ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



కమ్మర్ పల్లి ఆగస్టు11, ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య రక్షణలో భాగంగా ఎంపీడీవో రాజా శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ నిర్వహించారు, విద్యార్థులకు క్రమపద్ధతిలో మాత్రలు అందజేశారు.ఆరోగ్య విభాగం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ, పేగు పురుగుల నివారణకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాత సెక్రటరీకి వీడ్కోలు కొత్త సెక్రటరీకి ఘన స్వాగతం



కమ్మర్ పల్లి ఆగస్టు11,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలం కోనస ముందర్ గ్రామపంచాయతీ, సెక్రటరీ నవీన్ గౌడ్ బదిలీ పై వెళ్ళగా ఆయన స్థానంలో నియమితులైన నూతన సెక్రటరీ బట్టు శ్రీనివాస్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మహేందర్ రెడ్డి, జైడి శ్రీనివాస్ రెడ్డి,ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కొత్త సెక్రటరీకి శాలువాతో సన్మానం చేసి,పుష్పగుచ్ఛం అందజేశారు.పాత సెక్రట

## ఏకలవ్య హాస్టల్లో ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



ఇందల్వాయి మండల11, ప్రజా జ్యోతి. ఇందల్వాయి మండలం లోని గంగారం తండా జిపి పరిధిలోని ఏకలవ్య హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య రక్షణలో భాగంగా మెడికల్ ఆఫీసర్ %ఎతీఅర్ఘుఖ% ఆధ్వర్యంలో ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ నిర్వహించారు, విద్యార్థులకు క్రమపద్ధతిలో మాత్రలు అందజేశారు. అనంతరం కల్పన మాట్లాడుతూ, పేగు పురుగుల నివారణకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు ఏఎన్ఎం శారద ఆశ వర్కర్ జ్యోతి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో 22 ఫిర్యాదులు

– ఫిర్యాదులు చేసేవారు నిర్భయంగా మూడో ప్రమేయం లేకుండా ఫిర్యాదు చేసుకోవచ్చు

– పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకోవాలి

– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య







సిరికొండ ఆగస్టు 11( ప్రజా జ్యోతి) నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం 22 ఫిర్యాదులు రావడం జరిగింది. ఫిర్యాదులు స్వీకరించిన అనంతరంఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క సి.ఐ, ఎస్ ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని అన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

# ధర్మకర్తలుగా ప్రమాణస్వీకారం

– ముఖ్యఅతిథిగా బండారు శ్రీకాంత్ రావు



**ప్రజా జ్యోతి వర్గల్ ఆగస్టు 11:** తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తలుగా కూచారం సంతోష్ కుమార్, నాయకం శ్రీనివాసులు సోమవారం ప్రమాణ స్వీకారాలను ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి వి. విజయ్ కుమార్ సమక్షంలో సిద్దిపేట డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ ధర్మకర్తలు స్వామి వారి దర్శన అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి మండపంలో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ధర్మకర్తలను పూలమాలలతో శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ధర్మకర్తలు మాట్లాడుతూ శ్రీలక్ష్మీనరసింహస్వామి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన బండారు శ్రీకాంత్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. స్వామివారు ఈ అవకాశాన్ని మాకు కల్పించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో తీగులు తాజా మాజీ సర్పంచ్ కప్పరం భాను ప్రకాష్ రావు, వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, భూ%శీ%రెడ్డి హనుమంతరెడ్డి, జయల వేణుగోపాల్, మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాజలింగం గౌడ్, బుచ్చిరెడ్డి, మెదక్ పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తాళ్ల నవీన్ గౌడ్, ఎరుకలి నరసింహ, నవీన్ ముదిరాజ్, జక్కిడి బిక్షపతి రెడ్డి, జెక్కిడి నరసింహారెడ్డి, జెక్కిడి యాదగిరిరెడ్డి, బజార్ నవీన్, సింగీతం అమరేందర్ రావు, మంగలి యాదగిరి, మంగలి స్వామి, నాయిని శ్రీనివాస్, నాయిని లింగం, కిష్టాపూర్ రవి, కాంగ్రెస్ నాయకులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం ఏర్పాట్లుచేయాలి

– కలెక్టర్ కె హైమావతి



**నంగునూరు ( ప్రజా జ్యోతి )** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అతి త్వరలో ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలి. పబ్లిక్ మీటింగ్ ప్లేస్ సంబంధించి జంగల్ క్లియరెన్స్ తీసుకోవాలి. పబ్లిక్ మీటింగ్ కి వివిధ జిల్లాల నుండి ప్రజల సమీకరణ కోసం వాహనాల ఏర్పాటు, ఫ్యాక్టరీ దగ్గర పార్కింగ్ కోసం స్థల అన్వేషణ, ఫ్యాక్టరీ ఆవరణ లో పొదలను తొలగించాలని తెలిపారు. ప్రారంభానికి సంబంధించిన వేగంగా పనులను పక్కా ప్రణాళికలతో పగడ్బందిగా సిద్ధం కావాలని ఆయిల్ ఫ్రైడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

# పండుగ పేరుతో టికెట్ ధరలు పెంచిన ఆర్టీసీ

– రూ 90. ఉంటే 140 వసూళ్లు
– ఇదేమిటని ప్రశ్నిస్తే పండుగ స్పెషల్ అంటున్నారు
– ప్రయాణికుల ఆవేదన



**రాయపోల్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి** పండుగల పేరుతో ఆర్టీసీ ప్రయాణికుల వద్ద అదనపు చార్జీలు వసూలు చేస్తుండడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తే పండుగ స్పెషల్ అంటూ టిక్కెట్లు ఇస్తున్నట్లు ప్రయాణికులు వాపోయారు. రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన ఉడిది సాగర్ సోమవారం ఉదయం సికింద్రాబాద్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు టికెట్ తీసుకోగా రూ.140 కండక్టర్ టికెట్టు ఇచ్చాడు. అయితే సికింద్రాబాద్ నుంచి ప్రజ్ఞాపూర్ టికెట్ ధర రూ. 90హాఉండగా రూ 140 రూపాయలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని సాగర్ కండక్టర్ ను ప్రశ్నించారు. పండుగ స్పెషల్ బస్సులు నడుపుతున్నామని టికెట్ ధర అంతే ఉంటుందని కండక్టర్ తొ కొద్దిసేపు వాదించాడు. శనివారం పండుగ జరగగా సోమవారం కూడా ఆర్టీసీ బస్సులు అదనపు చార్జీలు వసూలు చేసి ప్రయాణికులను మరింత అసౌకర్యానికి గురి చేస్తున్నట్లు సాగర్ పేర్కొంటున్నాడు. మహిళలకు ఉచితంగా సౌకర్యం ఏర్పాటు చేయగా తమకు ఉన్న టికెట్ ధర కంటే అదనంగా స్పెషల్ బస్ పేరిట వసూలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్పు అంటే ఇదేనా ప్రయాణికుల వద్ద అందినకాడికి అదనపు బస్సుల పేరుతో వసూలు చేయడం దారుణమన్నారు. ఈ విషయంలో ఆర్టీసీ ఉన్నత అధికారులు చొరవ చూపి స్పెషల్ బస్సుల పేరిట అదనంగా టికెట్ ధర వసూలు చేయడానికి అదుపు చేయాలని ఆయన పేర్కొన్నారు. సామాన్యులు ఆర్టీసీ ప్రయాణం చేయడానికి జంకుతున్నారు.

## ఇప్పలగూడెం పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు అందజేత

ధాత కోడూరి కర్ణాకర్ రెడ్డి



**మర్కూక్ ఆగస్టు 11(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుకు మండల్ ఇప్పలగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు దాత కోడూరు కరుణాకర్ రెడ్డి పాఠశాల యూనిఫామ్ మరియు టై బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలోనే చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని మరియు భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల అవసరాల నెరవేర్చడానికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు కలిమ్ ఉల్లా న్యాయవాది భాస్కర్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు ఆయా తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా నమోదుకు చివరి తేదీ ఆగస్ట్ 13

– వ్యవసాయ అధికారి ఝాన్సీ

రైతుబీమా
RYTHU BIMA
FARMER'S INSURANCE

**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్ట్ 11** జూన్ 05-2025 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు మరియు కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన ఆర్వో ఎఫ్ ఆర్ పట్టు హోల్డర్ల వివరాలు ఆధారంగా పాత కొత్త అర్హులైన రైతుల బీమా పునరుద్ధరణ-నమోదు జరుగుతుందని వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు.18 నుండి 59 సంవత్సరాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 వరకు) ఉన్నవారు మాత్రమే అర్హులు. నమోదు కోసం రైతు తప్పక తీసుకరావాల్సిన పత్రాలు రైతు ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక్,నామినీ ఆధార్ కార్డు,రైతు బీమా ఎన్రోల్మెంట్ ఫామ్ ఒరిజినల్ మరియు జీరాక్స్ కాపీలను తీసుకురావాలి. వీటితోపాటు రైతు తప్పక హాజరై సంతకం పెట్టాల్సి ఉంటుందఅన్నారు.భూమి కలిగి ఇంకా రైతు బీమా చేసుకొని రైతులు వెంటనే చేసుకోవాలి.

# చక్రధర్ ఫైటర్ కాదు చీటర్

– కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్




**సిద్ధిపేట( ప్రజా జ్యోతి)** త్యంత నీచమైన నేర చరిత్ర కలిగిన చక్రధర్ గౌడ్ ఫైటర్ కాదు అని అతను ఒక పెద్ద చీటర్ అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నాయకులు బొమ్మల యాదగిరి మార్క సతీష్ గౌడ్ ఆలకుంట మహేందర్ సాకి ఆనంద్ ముద్దం లక్ష్మి కలీముద్దీన్ లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కనీస సభ్యత్వం లేని చక్రధర్ గౌడ్ వచ్చి చేసిన లాభం ఏమీ లేదు అని కానీ పార్టీలో మాత్రం కుంపటి పెట్టారు అని అన్నారు. ఆర్టీఐ పెడుతూ పెద్ద పెద్ద వ్యాపారస్తులను బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడు అని అన్నారు. విషయం కాస్త మైనంపల్లి హన్మంతరావు కి తెలియడంతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు అని అన్నారు. మరో 2. 3 రోజుల్లో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని తెలియడంతో ముందుగా చీటర్ చక్రధర్ గౌడ్ రాజీనామా డ్రామా చేశాడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీకు ఎవరైనా సభ్యత్వం ఇచ్చారా అని దొంగ లాగా వచ్చి దొంగ లాగే వెళ్లిపోయావు అని అన్నారు. ఉద్యోగాలను ఇప్పిస్తానని నమ్మించి ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుండి కుటుంబం మొత్తం డబ్బులు దోచుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఉండొద్దు అని అందరినీ కలుపుకుంటూ పోవాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డైనమిక్ లీడర్ మైనంపల్లి హన్మంతరావు అని అన్నారు. పూటకు ఒక పార్టీ మారుతున్న చీటర్ చక్రధర్ గౌడ్ ఏ పార్టీ కూడా సరిగ్గా పనిచేయలేదు అని బీఆర్ఎస్ కు ఎమ్మెల్యే హరీష్ రావుకు కోవర్టు లాగా పనిచేశారు అని అన్నారు. నేత చరిత్ర కలిగిన నువ్వు మనసున్న మా మంచి నాయకుడు మైనంపల్లి హన్మంతరావు పై నిందలు మోపడం సిగ్గుచేటు అని అన్నారు. చట్టానికి లోబడే పోలీసులు పనిచేస్తారు అని ఆ విషయం కూడా తెలియని అవివేకి అని నోటికి వచ్చినట్లుగా ఏదిపడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావును ని కాదు కదా కార్యకర్తను విమర్శించే స్థాయి నీకు లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారు అని బీసీలకు 42 శాతం ఇవ్వాలని ఢిల్లీకి వెళ్లి పోరాడితే అంత బూటకం అనడానికి నీరో ఎలా వచ్చింది అని అన్నారు. నేరాలు చేసిన నీపై కేసులు ఉంటే ఆ కేసులు కొట్టివేయించాలని మైనంపల్లి హన్మంతరావు ని ప్రాధేయపడింది మర్చిపోయావా అని అన్నారు. మా నాయకుడు ఆలకుంట మహేందర్ సర్వే నంబరు 2000 లోని స్థలానికి వెళ్లి కాంపౌండ్ వాల్ కూల్చివేస్తే ఆయన తల్లి వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అని అన్నారు. ఆ కేసు కోర్టు పరిధిలో ఉంది అని కోర్టు ఎలా తీర్పు ఇస్తే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. నీ లాగా నేత చరిత్ర కలిగిన వ్యక్తులు ఎవరు కూడా లేరు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావు పూజాల హరికృష్ణ కాంగ్రెసు నాయకులు కార్యకర్తలపై విమర్శిస్తే నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం జాగ్రత్త కబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి బొమ్మల యాదగిరి గంప మహేందర్ దేవులపల్లి యాదగిరి మార్క సతీష్ గౌడ్ కౌన్సిలర్ సాకి ఆనంద్ ఆలకుంట మహేందర్ పయ్యావుల ఎల్లం రియాజుద్దీన్. ఖలీముద్దీన్ గయాజుద్దీన్ తప్పేట శంకర్ హర్షద్ బాబు సంతోషా. వహాబ్ అజ్మత్ సాయి ప్రతాప్ రజిని కవిత సన తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అవస్థలు పడుతున్న రైతులు: ముక్క అనిల్



**నంగునూరు ( ప్రజా జ్యోతి )** ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు యూరియా దొరకగా అవస్థలు పడతా ఉన్నారని బిజెపి ఎస్సి మో ర్చ జిల్లా కార్యదర్శి ముక్కా అనిల్ అన్నారు. నంగునూరు మండలం రాజగోపాల్పేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులను చాలా అవస్థల గురి చేస్తుందని యూరియా దొరకక రైతులు వ్యవసాయ కేంద్రం వద్ద లైన్ లో నిలబడి చాలా అవస్థలు గురవుతున్నారని ప్రజాపాలన అందిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతులకు తీవ్ర అన్యాయం గురి చేస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని లేకుంటే బిజెపి పక్షాన మేము పెద్ద ఎత్తున రైతుల పక్షాన కొట్లాడడం జరుగుతుందని డిమాండ్ చేశారు .ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ ఓబిసి జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ మండల కార్యదర్శి సయ్యద్ రమేష్ నాయకులు నాగరాజు నర్సింలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



**చిన్నకోడూరు, ప్రజా జ్యోతి ఆగస్టు 11** మండల పరిధిలోని రామంచ గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఆత్య పాత్య క్రీడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా స్థాయి ఆత్య పాత్య అండర్-17 బాలుర, బాలికల క్రీడలు కొండపాక ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన. బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన రాజేందర్, అవినాష్ లు ప్రత్యేక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తవ్వ, ఉపాధ్యాయులు పి.ఇ.టి. సంతోషిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## నులిపురుగు నివారణకు మాత్రలు పంపిణి



**రాయపోల్/ దౌల్తాబాద్ ఆగస్ట్ 11 ప్రజా జ్యోతి** జాతీయ నులి పురుగు, ఫైలేరియా నివారణలో భాగంగా పిల్లలకు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని ఇందుప్రియాల్ వైద్యాధికారి డా.కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం ఇందుప్రియాల్ గ్రామం అంగన్వాడి కేంద్రం-3 లో ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నులి పురుగు,హా ఫైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ , డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నులి పురుగు ఫైలేరియా వ్యాధులు రాకుండా ప్రజలందరూ ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణ తగ్గించాలని వాటి ద్వారానే వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. లింఫాటిక్ ఫైలేరియాసిస్ అనే పరాన్నజీవి వలన ఫైలేరియా వ్యాధి వస్తుందని తొలిదశలో సాధారణంగా ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించవు. సంక్రమిత శరీరభాగాల్లో మంట ఎర్రబడటం జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. 10 సంవత్సరాల తర్వాతనే పూర్తి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు.దోమల ద్వారానే ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. నులిపురుగు నివారణ కోసం డీఈసీ 1 నుండి 19 సంవత్సరాల వరకు వయసు గలవారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, ల్యాబ్ టెక్నీషియన్ ఎల్లయ్య, అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన, ఆశ కార్యకర్త రేణుక, ఆయా పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుపై ట్రాక్టర్

## కేజ్ వీల్స్ నడిపిస్తే కేసు నమోదు చేస్తాం

ఎస్ఐ మధుసూదన రెడ్డి

**కల్హే ర్.11.ఆగస్టు. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండల పరిధిలోని బీటీ రోడ్లపై ట్రాక్టర్ దమ్ము చక్రాలతో నడిపిస్తే ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ ఎస్.మధుసూధన్ రెడ్డి అన్నారు. దమ్ము చక్రాలకు ప్రత్యేక ప్లాస్టిక్ రూపంలో దొరికే ప్రత్యేక ప్లాస్టిక్ తొడుగులను దమ్ము చక్రాలు కొమ్ముచుకోవాలని ఎవరైనా దమ్ము చక్రాల కారణంగా రోడ్లు దెబ్బతిని త్వరగా పాడవుతాయని, దీంతో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారుతుందన్నారు. లక్షల ప్రజాధనంతో వేసిన రోడ్డులను కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యతని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.



# ఆధార్'కు రెండే సంచులు

– అయినా తప్పని యూరియా కొరత – ఉమ్మడి మండలాల్లో అదే పరిస్థితి



**రాయపోల్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి.** యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. అంతకుముందు బోరుబావుల వద్ద వేసి న వరి నాట్లకు యూరియా అవసరం ఉండడంతో రైతులు ఇటు పొలం పనుల తో పాటు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. రోహిణి కార్తెతో మొదలైన వ్యవసాయం పనులు సకాలం లో వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో బోరుబావుల వద్ద కొద్దిపాటి నాట్లు వేశారు. ముందు వేసిన నాట్లకు పై పాటుగా యూరియా వేయాల్సి ఉన్నా అది దొరకక పోవడం తో రైతులు నానా అవస్థలు పడుతు న్నారు. ఉమ్మడి దౌల్తాబాద్. రాయపోల్ మండలాల్లో నాలుగు ఆగ్రోస్ కేంద్రాలు. ఫర్టిలైజర్ షాపులు ఉన్నప్పటికీ యూరియా కొరత తీరడం లేదు. ఒక్క ఆధార్ కార్డుకు రెండు బ్యాగుల యూరియాను ఇవ్వడంతో పాటు దానికి తోడు నానో యూరియా. పొటాష్ ఎరువును అందిస్తున్నారు. అవసరం లేకున్నా రైతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండ లంలో గ్రామానికి అయినా వచ్చినా ఆధార్ కార్డుకు ఒకటి ఇస్తాం రెండు ఇస్తామని దుకాణం యజమానులు నానా ఇబ్బందుల గురి చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం హైమద్ నగర్ గ్రామానికి రెండు ఫర్టిలైజర్ షాపులకు యూరియా రాగా ఫర్టిలైజర్ వ్యాపారులు ఒక్క ఆధార్ కార్డుకు రెండు బ్యాగుల యూరియాను అందించారు. దీంతో రైతులు తీరు అసంతృప్తి గురయ్యారు. వర్షాలు కురుస్తున్నందున. వరి. మొక్కజొన్న పంటకు యూరియా వేయాల్సి ఉందని. కానీ రెండు సంచులు ఇస్తుండ డంతో తమకు సరిపోవడం లేదని రైతులు వాపోయారు. దౌల్తాబాద్. రాయపోల్ మండలాల్లోని ఆయా గ్రామాల రైతులు యూరియా కోసం ఎదిరిచూస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు యూరియాను అధికారులు అందుబాటులో ఉంచే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రెండు మండలాల రైతులు పేర్కొంటున్నారు.

# రైతుకు భీమా రైతు భీమా పథకం

– దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడిఏ మల్లయ్య

**రాయపోల్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి.** కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడిఏ మల్లయ్య రైతులకు సూచించారు. సోమవారం ఆయన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతుల ఇస్తున్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్త పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులందరూ ఆగస్టు 13వ తేదీ లోపు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. 2025 జూన్ 5వ తేదీ వరకు నూతనంగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు దరఖాస్తులకు అర్హులని అన్నారు. రైతు వేదికలో 2025 సంవత్సరానికి గాను రైతు బీమా నమోదు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు చేపట్టారు. అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవాలిఇంతకుముందే రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఇంతకు ముందు సంవత్సరాలలో రైతు బీమా నమోదు చేసుకొని ఇప్పుడు మార్పులు చేర్పులు చేసుకోదలచిన రైతులు ఆగస్టు 12వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అని తెలిపారు. ధరఖాస్తు ఫారం తో పాటు రైతు ఆదార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, నామిని ఆదార్ కార్డు జిరాక్స్ తీసుకుని రైతు స్వయంగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, ఏఓ జాదవ్ సాయి కిరణ్, ఏఇఓలు సంతోష్ కుమార్, రజనీకాంత్ పాల్గొన్నారు.



## అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందిన లబ్ధిదారులకుసీఎంఆర్ ఎఫ్ వర ప్రసాదం




మొయినాబాద్ ఆగస్టు 11(ప్రజాజ్యోతి) : మర్పల్లిమార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మోమిన్ పేట్.లో వివిధ కారణాలవల్ల అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన లబ్దిదారు, కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వర ప్రసాదం లాంటిది, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మోమిన్ పేట మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు శంకర్ యాదవ్ అధ్యక్షతన లబ్దిదారులకు,సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమ%ం% లో పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తో కలిసి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్దిదారులకు సుమారు 17,25,000/రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్, సురేందర్, మల్లారెడ్డి, బాల్ రెడ్డి, గిరి సింగ్, ఏ రాజ్, ఏజాజ్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ చారి, సోషల్ మీడియా కన్వీనర్, శ్రీకాంత్ గౌడ్ కావలి శ్రీనివాస్, మైపాల్, చంద్రయ్య, వివిధ గ్రామల నుండి వచ్చిన లబ్దిదారులు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి ప్రతినిధి : మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనస భ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ భారస అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్,ఉంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత,కాలనీ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,కోశాధికారి మోహన్ రెడ్డి మరియు పలువురు నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ గాంధీ

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) : రూ.23 కోట్ల 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి కాలనీ,రైల్ విహార్, పాపిరెడ్డి కాలనీ,సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్,మారుతి నగర్,సెంట్రల్ పార్క్ ఫేస్ 2, శిల్ప గార్డెన్,వెంకటేశ్వర నగర్, క్యామ్లెట్ లే ఔట్, మసీదు బండ పీఏసీ లే ఔట్, ఇందిరా నగర్ కాలనీలలో రూ.15 కోట్ల 83 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వరద నీటి కాల్వ నిర్మాణ పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం వెంకట్ రెడ్డి కాలనీ,రైల్ విహార్,పాపిరెడ్డి కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్,మారుతి నగర్,సెంట్రల్ పార్క్ ఫేస్ 2,శిల్ప గార్డెన్,వెంకటేశ్వర నగర్, క్యామ్లెట్ లే ఔట్, మసీదు బండ పీఏసీ లే ఔట్, ఇందిరా నగర్ కాలనీలలో రూ.15 కోట్ల 83 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని,సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు.సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పాపిరెడ్డి కాలనీ ముఖద్వారం ప్రారంభించడం జరిగినది. కాలనీకి చిరునామా ఉంటుంది అని, కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు..వెంకట్ రెడ్డి కాలనీలో రూ. 317 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పలుచోట్ల వరద నీరు కాలువలకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి




జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1(ప్రజాజ్యోతి) : ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి, విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్బంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ అటెండన్స్ తప్పనిసరిగా ఉండాలని, మిగతా అందరు అధికారులు కూడా అటెండన్స్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు సమన్వయ ముతో ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ
# ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి









జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11(ప్రజాజ్యోతి) : 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారము పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారి అధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పట్టణంలోని కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి చాల ప్రాదాన్యాత ఉందని, నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపుర ుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన (నేషనల్ డి వార్మింగ్ డే)ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయస్సు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే మాత్రలు వేయనునట్లు తెలిపారు. నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపు రుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, బలంగా లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయని, ఈ సమస్యల నివారణకు పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శు భ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని, ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. సోమవారం తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సవంత్సరం పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచిం చారు. అనంతరం వంట గదిని పరిశీలించి బియ్యము నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రాకారమ భోజనం ఉండాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితా దేవి, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, డాక్టర్ పవిత్ర, రెసిడెన్షియల్ వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ప్రోగ్రాం అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గీలో భారీ వర్షం..ఎస్సీ కాలనీ ఇళ్లలోకి చేరిన నీరు

బషీరాబాద్ ఆగస్టు 11 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలోఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆప్రాంతం ఇళ్లలోకి సోమవారం రోజు మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో ఇళ్లలోకి భారీ వరద నీరు రావడంతో అక్కడున్న కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. పై నుండి వచ్చే వర్షపు నీరు రోడ్డుపై సైడ్ రెన్స్ ఆ వరద నీరుతో మునిగిపోవడం రోడ్డుపై నడవలేక మోకాటి లోతు వర్షపు నీటితో వృద్ధులుచిన్నారులు వీధుల్లో వెళ్లాలంటే నరకప్రాయంగా ఏర్ప డింది. భారీ వరద నీరు ఇళ్లలోకి చేరడంతో దీంతో ఇళ్లలోని వస్తువులని తడిసి ముద్దయ్యాయని, అర్ధరాత్రి పూట ఇదే పరిస్థితి ఏర్పడితే ఏంచే యాలో ఆ కాలాన్నివాసులు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు డ్రైనేజీలు ఏర్పాటు చేసి వరద నీటి నుంచి తమకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

## మోటారు బీమా పంపిణీలో భాగంగా భాగస్వామ్యం చేసుకున్న ఐసీఐసీఐ లాంబార్డ్, మహీంద్రా ఫైనాన్స్



ఆగస్టు 11 ప్రజాజ్యోతి : ముంబై : ఐసిఐసిఐ లోంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ (ఐసిఐసిఐ లోంబార్డ్), భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటి, తన వినియోగదారులకు మోటారు బీమా ప్రోడక్టులను పంపిణీ చేయడానికి భారతదేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (మహీంద్రా ఫైనాన్స్) తో భాగస్వామ్యం ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా మహీంద్రా ఫైనాన్స్‌కు ఉన్న విస్తృత గ్రామీణ మరియు పాక్షిక-పట్టణ వ్యాప్తిని, ఐసీఐసీఐ లోంబార్డ్‌కు ఉన్న మోటార్ ఇన్సూరెన్స్ నైపుణ్యంతో కలిపి, మరింత సులభంగా అందుబాటులో ఉండే మరియు కస్టమర్ అవసరాలకు అనుగుణంగా ఉండే బీమా పరిష్కారాలను వినియోగదారులకు చేరవేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, మహీంద్రా ఫైనాన్స్ కస్టమర్లు ఇప్పుడు ఐసిఐసిఐ లోంబార్డ్ అందించే మోటార్ బీమా ప్రోడక్టుల విస్తృత పోర్ట్ఫోలియోకు ప్రాప్యతను పొందడం ద్వారా, వారి పెద్ద ఆర్థిక ప్రయాణంలో రక్షణ సజావుగా పొందుపరచబడిందని నిర్ధారిస్తుంది. సకాలంలో మరియు సంబంధిత బీమా పరిష్కారాలతో మహీంద్రా ఫైనాన్స్ యొక్క విస్తృత కస్టమర్ బేస్‌ను చేరుకోవడం ద్వారా ఆర్థిక చేరికను మరింతగా విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మిస్టర్. సంజీవ్ మంత్రి- మేనేజింగ్ డైరెక్టర్ %ఇ% సిఇఒ, ఐసిఐసిఐ లోంబార్డ్ ఇలా పేర్కొన్నారు, "ఐసీఐసీఐ లోంబార్డ్ వద్ద, బీమా అనేది వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని విశ్వసిస్తాము-అది అందు బాటులో ఉండాలి, సంబంధితంగా ఉండాలి మరియు వారి రోజువారీ ఆర్థిక ప్రయాణంలో సజావుగా మిళితం కావాలి. మా బహుళ-ఉత్పత్తి, బహుళ-చానల్ వ్యూహం ఈ తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. మహీంద్రా ఫైనాన్స్‌తో ఈ భాగస్వామ్యం, పట్టణ వినియోగదారులకు మా సేవలను విస్తరించడమే కాకుండా, విశ్వసనీయమైన మరియు గౌరవనీయమైన ఆర్థిక భాగస్వామి ద్వారా పాక్షిక-పట్టణ మరియు గ్రామీణ భారతదేశంలో మరింత లోతుగా చేరుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. వ్యక్తులు మరియు వ్యాపారాలకు ఆరోగ్యం, మోటార్, ఆస్తులు, జీవనోపాధి వంటి రంగాలలో అవసరమైన రక్షణను వేగంగా మరియు సులభంగా చేరవేయడమే మా లక్ష్యం. ఆర్థిక చేరికను మరింత విస్తరించడంలో, స్థిరమైన భారతదేశ నిర్మాణ దిశగా ఇది మా భాగస్వామ్య నిబద్ధతలో మరో కీలకమైన ముందడుగు."మిస్టర్. రౌల్ రెబెల్లో, మేనేజింగ్ డైరెక్టర్ %ఇ% సిఇఒ, మహీంద్రా ఫైనాన్స్ ఇలా అన్నారు, "మహీంద్రా ఫైనాన్స్‌లో, ఐసిఐసిఐ లోంబార్డ్ బీమా నైపుణ్యాన్ని మా విస్తృతమైన పరిధితో సమన్వయం చేసి, వినియోగదారులకు సులభంగా అందుబాటులో ఉండే, అర్థవంతమైన ఆర్థిక పరిష్కారాలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ భాగస్వామ్యం, ఆర్థిక భద్రతతో వినియోగదారులను శక్తివంతం చేసే మా ప్రయాణంలో మరో ముఖ్యమైన అడుగును సూచించడమే కాక, అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి విశ్వసనీయ మరియు బాధ్యతాయుత ఆర్థిక భాగస్వామిగా ఉండాలనే మా నిబద్ధతను మరింత బలపరుస్తుంది." మహీంద్రా ఫైనాన్స్ లోతుగా పాతుకుపోయిన కమ్యూనిటీ ఉనికి మరియు ఐసిఐసిఐ లోంబార్డ్ యొక్క కస్టమర్-కేంద్రీకృత, సాంకేతిక ఆధారిత విధానాన్ని సమన్వయం చేయడం ద్వారా, ఈ భాగస్వామ్యం బీమా పరిధిని విస్తరించడంలో, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో, మరియు దేశవ్యాప్తంగా ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పరిగి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ నెంబర్ వన్ పాఠశాలలో విద్యార్థులకు జాతీయ నులిపు రుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ నులి పురుగుల నివారణ ద్వారా చిన్నారులు సం పూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు, పాఠశాలలు, కళాశా లలు, అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న వారు తప్పనిసరిగా ఈ మాత్రలను వేసుకోవాలి అని సూచించారు. ప్రజలు పరిశుభ్రత, పారిశు ధ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. నులిపురుగులు సంక్రమించకుండా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మాత్రలను వినియోగించాలని, అధికారులు పర్యవేక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నేటి బాలలు రేపటి పౌరులు వారి సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుని రావడంతో ఎమ్మెల్యే స్పందిస్తూ, సంబంధిత పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల గ్రౌండ్లో సీసీ రోడ్ బెడ్ వేయాలని ఉపాధ్యాయులు కోరగా, వెంటనే రూ.7 లక్షలు మంజూరు చేసి, నిర్మాణ పనులకు పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిజి పిఏ జంక్షన్-మన్నెగూడ నేషనల్ హైవేకు తొలగిన అడ్డంకులు ప్రారంభమైన పనులు

- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




పరిగి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి) : టిజి పిఏ జంక్షన్-మన్నెగూడ నేషనల్ హైవే పనులను మరియు మొయినాబాద్ వద్ద జరుగుతున్న బైపాస్ రోడ్డు పనులను సోమవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1050 కోట్లతో టిజి పిఏ జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నిర్మించబోయే నేషనల్ హైవే పనులకు అన్ని అడ్డంకులు తొలగాయని చెప్పారు. రోడ్డు ఇరువైపులా ఉన్న మర్రి చెట్ల విషయంలో గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసిన పర్యావరణ వేత్తలు, కేసును ఉపసంహరణ కు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదేవిధంగా మన్నెగూడ నుంచి కొడంగల్ నియోజకవర్గంలోని కర్ణాటక సరిహద్దు వరకు రూ.1000 కోట్లతో నాలుగు లైన్ల రహదారి మంజూరైందని తెలిపారు. టిజి పిఏ జంక్షన్ నుండి మన్నెగూడ మీదుగా కొడంగల్ నియోజకవర్గంలోని కర్ణాటక సరిహద్దు వరకు మొత్తం రూ.2000 కోట్లతో నాలుగు లైన్ల రహదారి మంజూరైందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోడ్డు పనులను త్వరగతిన పూర్తి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఈ రహదారి పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, ప్రాంతీయ అభివృద్ధికి ఊతమివ్వనుందని ఆయన అన్నారు. నిర్మాణంలో ఉన్న రహదారి పనులు వేగవంతంగా పూర్తిచేయడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విశ్వనాథ్ పూర్ కక్రవేణి నది నుండి ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వకండి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు రైతుల వినతి



యాలాల్, ఆగస్టు 11 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా యాలాల మండ లం విశ్వనాథ్ పూర్ కక్రవేణి నది నుండి ఇసుక తవ్వకాలకు అను మతి ఇవ్వకూడదని వికా రాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను రైతులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సంద ర్భంగా యాలాల్ మండల మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ కక్ర వేణి నదిలో ఇసుక తీయడం వలన రైతులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు నదిలో ఉన్న బోరు మోటర్ పనిచేయడం లేదని అన్నారు రైతులను దృష్టిలో పెట్టుకుని ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వద్దని రైతుల తరపున కోరారు. జిల్లా కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందించి అనుమతులు ఇవ్వమని రైతులకు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు, జిల్లా కలెక్టర్‌ని కలిసిన వారిలో విశ్వనాధ్పూర్ యాలాల్ గోవిందరావుపేట్ గ్రామాల రైతులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డీ, బుర్నపురి నాగప్ప, %ది%. మాధవ రెడ్డీ, అశోక్, గజ్జల్ల మల్లప్ప, అహ్మద్, బసప్ప పీర్నయిపల్లి, భాస్కర చారి, బషీర్ మరియు తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల మాత్రలు పంపిణీ

- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ఎల్బీనగర్, ఆగస్టు 11 ప్రజాజ్యోతి ప్రతినిధి : బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్ నులిపురుగు నివారణ మాత్రలను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పిల్లలకు వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగులను నివారించడానికి మరియు రక్తహీనతను తగ్గించ డానికి నులిపురుగుల మందులను వేయించాలని మరియు నులిపురుగుల నివారణకు పరిసరాలలో పరిశు భ్రత పాటించాలి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి,బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదు అని పిల్లలకు హితోపదేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు భరద్వాజ్, ఏఎన్ఎం శశికళ, ఆశ వర్కర్ అఖిల, ఉపాధ్యాయురాలు శివరంజని, రాణి, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరి భూమిని కాపాడండి

### - ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గోధూర్ గ్రామ అభివృద్ధి కమిటీ

మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్టు 11, ప్రజా జ్యోతి:

మా ఊరి భూమిని కాపాడండి అంటూ సోమవారం రోజున ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు వివరాల్లోకి వెళ్తే.. ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము పక్కన ఉన్న భూమి కొంతమంది



కబ్జా చేసినారు. దేవస్థానము యొక్క భూమిని 153 సర్వే నెంబర్ లో ఉన్న వారు వారి హద్దులు దాటి మా గ్రామంలో ఉన్న భూమిలోకి చొరబడడం జరిగింది. సర్వే చేసి వారి హద్దులు నిర్వహించి మా గ్రామం యొక్క భూమిని కాపాడండి అని గోధుర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల ఎంఆర్ఓ కు వినతి పత్రం సమర్పించినారు. ఈ విషయమై అధికారుల స్పందించి వారం రోజుల్లో 153 సర్వే నెంబర్ గల భూమిని కోలసి హద్దులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గోదురు గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ ఎడపెల్లి వెంకట స్వామి, ఉపాధ్యక్షుడు తడిసిన ప్రవీణ్, క్యాషియర్ రాధారపు రాజు, రైటర్ వల్ల కొండ శ్రీధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది....

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్

రామడుగు,ఆగస్టు 11(ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు. అమలు చేయాలని సోమవారం బిజెపి రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం



ముట్టడి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి పథకాలను అమలు చేయడం మరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం,పంటకు 500 రూపాయల బోనస్,రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, 6000 పెన్షన్ల లాంటి పథకాల అమలు మరిచారని అన్నారు. అలాగే స్థానిక సమస్యలపై అధికారులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత కొద్ది రోజుల క్రితం మంత్రులు మండలానికి వస్తే సమస్యలను తెలిపేందుకు వెళ్లిన రైతులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం సిగ్గుచేటని అన్నారు.ఇప్పటికైనా స్పందించి పథకాల అమలుపై ప్రభుత్వం దృష్టి సాధించాలని లేనియెడల ప్రజల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మోడీ రవీందర్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ, ఆహ్వానం

**శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు టౌన్ సీఐ కరుణాకర్ ఆహ్వానిస్తున్న దృశ్యం**

హుజురాబాద్, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి)

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేదిన శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అనంతరం మంగళవారం 19వ తేదీన



ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆవిష్కరించడం జరిగినది. కమిటీ నిర్వాహకులు సభ్యులు అందరూ కలసి వారిని ముఖ్య అతిథిలుగా రావాల్సిందిగా కోరారు. అనంతరం ఆహ్వానించడం ఆహ్వాన పత్రికలను అందించి ఆహ్వానం పలకడం జరిగిందనీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి,సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక, పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధికి స్వదేశీ ఉద్యమం, ప్రతి భారతీయుడి అసాధారణ బాధ్యత

### ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్

జగిత్యాల, ఆగస్ట్ 11, ప్రజాజ్యోతి

మన భారతదేశం అనేక శతాబ్దాల పురాతన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, సామాజిక వైభవంతో ప్రపంచంలో గొప్పతనాన్ని సంతరించుకున్న దేశం. ఇది కేవలం భౌగోళిక స్థలం మాత్రమే కాదు, అనేక పౌరాణిక కథలు, సంప్రదాయాలు, ఆచారాలతో నిండిన జీవంత సాంస్కృతిక భావజాలం. అయితే, ఈ గొప్పతనం కేవలం సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంపదకు మాత్రమే పరిమితం కాదు. దేశ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక ప్రగతి కూడా అంతే ముఖ్యమైన అంశాలు.ఈ నేపథ్యంలో "భారత్ ఇజ్ ఫస్ట్" అనే నినాదం ప్రతి భారతీయుడి జీవన విధానంలో గాఢంగా నిలిచి, జాతీయ ఆత్మగౌరవం మరియు ఆర్థిక స్వాతంత్ర్యానికి మార్గదర్శకంగా ఉండాలి. ఇది కేవలం ఒక స్లోగన్ మాత్రమే కాదు, మన ప్రతి రోజు తీసుకునేనిర్ణయాల్లోప్రతిఫలించాల్సిన సంకల్పం.
ప్రతి పండుగ, ప్రతి ఉత్సవం మన సంస్కృతి ప్రతీకగా నిలవడమే కాక, ఆ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడం కూడా అత్యంత అవసరం. పండుగల సందర్భాల్లో విదేశీ వస్తువులపై ఆధారపడటం తగదు. ఉదాహరణగా, దీపావళి, ఉగాది, సంక్రాంతి వంటి పండుగలలో మన స్వదేశీ వస్తువులను కొనడం ద్వారా గ్రామీణ పరిశ్రమలు, గృహోపయోగ వస్త్రాలు తయారీదారులు, కళాకారులు, వ్యాపారులు అభివృద్ధి చెందుతారు. ప్రధానమంత్రి కాశీ పుణ్యక్షేత్రంలో స్పష్టంగా ప్రకటించారు %-% "స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం మాత్రమే కాదు, మన సంస్కృతికి, మన ఆత్మకు మద్దతు ఇవ్వడం కూడా అదే. మన దేశంలో తయారైన వస్తువులను కొనటం మన జాతీయ బాధ్యత."
ఈ మాటలు మన దేశ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయి. స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వడం కేవలం ఆర్థిక అంశమే కాక, మన సంస్కృతిని నిలబెట్టడం, భవిష్య తరాలకు మంచి పాఠం ఇవ్వడం కూడా.ఈ "భారత్ ఇజ్ ఫస్ట్" భావన మన ప్రతి ఒక్కరి జీవితంలో ప్రవేశించి, మా తెలుగు మాతృభూమిలోని ప్రతి గ్రామం, నగరం, ప్రతి కుటుంబంలో వెలుగులా పండాలి. ప్రపంచం ముందుంటే మన దేశం నిలబడాలంటే ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చాలి. విదేశీ వస్తువులను వదిలి మన స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా ఆ బలం సంపాదించవచ్చు.
ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మనం అనుసరించవలసిన కొన్ని కీలక చర్యలు:
1. విదేశీ వస్తువులపై ఆధారాన్ని తగ్గించడం:
విదేశీ వస్తువులను కొనటం మితంగా చూసుకుని, ముఖ్యంగా పండుగల, వేడుకల సమయంలో జాగ్రత్తగా ఉండాలి. అవగాహనతో కొనుగోలు చేస్తేనే మన ఆర్థిక వ్యవస్థలో స్వదేశీ పరిశ్రమలు ముందుకు సాగగలవు. మనం మన సంస్కృతి, ఆచారాలను గౌరవిస్తూ వాటికి అనుగుణంగా ఉత్పత్తులు కొనుకోవడం అవసరం.
2. స్థానిక వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం:
ప్రతి ఒక్కరూ మన దేశంలో తయారైన వస్తువులను కొనడం ద్వారా స్థానిక పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. స్థానిక ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. స్థానిక వ్యాపారాల పట్ల మమ్మల్ని బాధ్యతగల కొనుగోలుదారులుగా నిలబెట్టుకోవాలి.
3. స్వదేశీ ఉత్పత్తుల గురించి అవగాహన పెంపొందించడం:
కుటుంబ సభ్యులు, స్నేహితులు, పాఠశాలలు,



కళాశాలలు, కార్యాలయాల్లో మన స్వదేశీ ఉత్పత్తుల ప్రాధాన్యత గురించి చర్చించి, అవగాహన సృష్టించడం అవసరం. ఈ సందేశం ప్రతి తరం, ప్రతి వర్గం మధ్యకి చేరాల్సిన బాధ్యత మన అందరికి ఉంటుంది.
4. ప్రతి ఒక్కరి కొనుగోలులో స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వడం:
చిన్న చిన్న మార్పులు కూడా పెద్ద పరిణామాలకు దారితీస్తాయి. మీ కొన్నీ స్వదేశీ వస్తువులు ఉంటే, దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చినట్లే. మీ ఒక నిర్ణయం దేశ అభివృద్ధికి కొత్త దిశ చూపుతుంది.
5.పండుగల్లోస్వదేశీఉత్పత్తులను వినియోగించి ఉత్సాహంగా జరుపుకోవడం:
ప్రతి పండుగలో స్వదేశీ వస్తువులను ఉపయోగించడం వాటి వల్ల కలిగే గర్వం, భక్తి భావాన్ని పెంచుతుంది. ఇది మన సంస్కృతి పట్ల భక్తిని పెంచుతూనే ఆర్థిక రంగాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. పండుగ వేళ స్వదేశీ వస్తువుల వినియోగం ఒక సంప్రదాయంగా, గౌరవంగా నిలవాలి.
మన భారతీయుడైన ప్రతి మనిషి ఈ దేశాభివృద్ధి బాధ్యతను తన హృదయాల్లో మరువకూడదు. ప్రతిరోజూ తీసుకునే చిన్న నిర్ణయాల ద్వారా మనం దేశ అభివృద్ధికి సహకరించగలుగుతాము. పెద్ద త్యాగాలు లేకపోయినా, మన జీవన శైలిలో మార్పులు తీసుకురావడం ద్వారా దీర్ఘకాలంలో దేశాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్లగలము.
ప్రధానమంత్రి మాటల్లో చెప్పబడింది"దేశ అభివృద్ధి ప్రతి ఒక్కరి కృషిపై ఆధారపడి ఉంటుంది. ఒక్క వ్యక్తి మారితే, సమాజం మారుతుంది. సమాజం మారితే, దేశం అభివృద్ధి చెందుతుంది." ఈ మాటలను మనం జ్ఞాపకం పెట్టుకుని, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవడం ద్వారా 'భారత్ ఇజ్ ఫస్ట్' ధోరణిని మన జీవితాల్లో నిలిపెట్టి, దేశం భవిష్యత్తుకు దారితీయాలి.
భారతదేశ అభివృద్ధి కోసం మన అందరి కలయికే కీలకం. మనం ఒక్కటయ్యి, జాతి భావనతో ముందడుగు వేస్తే మన దేశం నిజంగా ప్రపంచ వేదికపై వెలుగులు చిమ్ముతుంది. ప్రతి ఒక్కరికీ ఇది ఒక దైవిక బాధ్యత. ఈ బాధ్యతను తీసుకుని, మన సంపదైన స్వదేశీ వస్తువులను గౌరవించి, కొనుగోలు చేసి, దేశ అభివృద్ధికి మన కృషిని అంకితం చేద్దాం.భారత్ అభివృద్ధి మార్గంలో స్వదేశీ ఉద్యమం అనేది కేవలం ఆర్థిక ప్రయత్నం మాత్రమే కాదు, అది మన సంస్కృతి, గౌరవం, ఆత్మగౌరవం, జాతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది.

## అభివృద్ధి ముసుగులో అన్యాయం చేస్తే సహించబోము.

- **కూల్చిన నిరుపేదల ఇళ్లను తిరిగి కట్టించాలి.**
- **డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలి.**
- **మాజీజడ్పీ చైర్ పర్సన్ దావ వసంత.**

జగిత్యాల టౌన్,ఆగస్టు 11, (ప్రజాజ్యోతి)

జగిత్యాల అర్బన్(మున్సిపాలిటీ) కు చెందిన నూకపల్లి డబుల్ బెడ్ రూం కాలనీని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కలిసి సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.నూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ డబల్ బెడ్ రూమ్ లో ఉంటున్న నివసితులు దోమలు, పాములు తెలు వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యల గురుంచి ఏకరువు పెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత అధికారుల తో, మునిసిపల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని.వారం రోజుల తర్వాత మళ్ళీ వస్తామని.లేకపోతె ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.
గతంలో మంజూరై ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు కొంత బెస్మెంట్, లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్ వరకు నిర్మించుకున్న వాటిని ఇటీవల తొలగించిన వాటిని అట్టి లబ్దిదారులతో కలిసి పరిశీలించారు.కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి లబ్దిదారులతో చర్చించి వెంటనే వారికి



ఇంటి స్థలాలు, నిర్మాణానికి డబ్బులు లేదా డబల్ బెడ్ రూమ్ లో ఖాళీగా ఉన్న వాటిలో ఇవ్వాలని బి ఆర్ యస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు .కేసీఆర్ అప్పటి ఐటీ మినిష్టర్ కేటీఆర్, అప్పటి ఎంపీ కవితక్క సహకారం తో మంజూరైన 4500 డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ వద్ద మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఇన్ని కోట్లు తెచ్చినం, అన్ని కోట్లు తెచ్చినం చెప్తున్నారు కానీ సమస్యలు అలానే ఉన్నాయి.వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కేసీఆర్ ని గుర్తుకు తెచ్చుకొని.మళ్ళీ ఎన్నికల్లో కేసీఆర్ ని గెలిపించుకుంటామని ముక్త కంఠం తో తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసరి బాబు,సమిండ్ల వాణి శ్రీనివాస్,జగిత్యాల రూరల్ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు వొళ్లెం మల్లేశం, జగిత్యాల అర్బన్ జడ్పీటీసీ సంగెపు మహేష్ నాయకులు శీలం ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మాక్ పోలింగ్

రామడుగు,ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

రామడుగు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలో ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికలు కీలకపాత్ర పోషిస్తాయని,రేపటి పౌరులైన నేటి




బాలలు ఎన్నికలలో ఓటు హక్కును ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, సంధ్య,హరిప్రసాద్,అశోక్ ఉన్నారు.
పకడ్బందీ ప్రణాళికతో

## కాంగ్రెస్ ఎన్నికల హామీలు నెరవేర్చాలి

### స్థానిక సమస్యలపై నిరంతర పోరుకు సిద్ధం

### నిరసన ర్యాలిలో మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11,(ప్రజాజ్యోతి)

గత ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తందని, మండలంలో పేరుకు పోయిన పలు సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ డిమాండ్ చేశారు. మండలంలో వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా పేరుకుపోయిన ఈ క్రింది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శంకరపట్నం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికారిక ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి లు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కరీంపేట వరకు రోడ్డు వెడల్పు వెంటనే చేపట్టాలని,
కన్నాపూర్, రాజాపూర్, కాచాపూర్ మరియు గద్దపాక గ్రామాల మీదుగా ఉన్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని,ఎమ్మెల్యే ఎన్నికల హామీలలో భాగంగా సంవత్సరంలోపే నిర్మాణం చేపడతానన్న కన్నాపూర్ నుండి అర్కండ్ల వెళ్లే వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని,
కేశవపట్నం వయా పాపయపల్లి నుండి ఎగ్లాస్ పూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని,
ముత్తారం నుండి ఎరడపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, లింగాపూర్ నుండి పోతిరెడ్డిపేట వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని,
అసంపూర్తిగా నిర్మించిన అరుంధతి కళ్యాణమండపాన్ని రాష్ట్రప్రభుత్వం వెంటనే పూర్తిచేయాలని, గుడాటిపల్లి నుండి మెట్‌పల్లి వరకు బిటి నిర్మాణం చేపట్టాలని, అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, క్లోరినేషన్, మరియు దోమల నివారణకు దోమల



మందు స్ప్రే చేయించాలని డిమాండ్ చెశారు. ఇట్టి సమస్యల పరిష్కారానికి మానకొండూరు శాసనసభ్యులు వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించి పనులు పూర్తి చేయించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయా గ్రామాల ప్రజలతో అతి త్వరలో మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, పదాల వెంకటలక్ష్మి, ఇంద్రసేనారెడ్డి. గౌరవేని శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, అంతం రాజిరెడ్డి, ఐలయ్య. సుదగోని శ్రీనివాస్, పెసరి వీరార్జున్, నిమ్మశెట్టి సంపత్. దాసరి సంపత్, కాంతాల రాజిరెడ్డి, బొజ్జ సాయి నూనె కొండల్ రెడ్డి. బోడ చుక్కల శ్రీకాంత్.పోతునూరి రాజు, తుమ్మరాజు. గూళ్ళ రాజు. నరసయ్య. రాజేందర్, అరవింద్. శ్రీకాంత్ లతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, తోట అనిల్. రవి. రాజు. సతీష్. సాగర్. శ్రీకాంత్. బిట్టు. సందీప్. తిరుపతి.నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ అభివృద్ధి...

**మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తాం...**

**నగరంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ...**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి)

పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన.. ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ, ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ, తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , ఆర్డీవో మహేశ్వర్,



మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లాఅధికారులు, , మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి

**గిరిజన దర్బార్ లో ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

భద్రాచలం, ఆగస్టు 11 గిరిజన దర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన రాహుల్, వాటిని సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ, అర్హులైన దరఖాస్తుదారులకు వారు కోరిన సంక్షేమ



పథకాలను అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని సమస్యలను ఆయన అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంబంధిత మండల అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగతా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయడానికి కృషి చేయాలని యూనిట్ అధికారులకు సూచించారు.గిరిజనులు అధికంగా పోడు భూముల సమస్యలు, పోడు పట్టాలలో పేర్ల మార్పు, రైతుబంధు రుణాలు, కొత్త ఇసుక సొసైటీల ఏర్పాటు, ఎల్టీఆర్ భూ సమస్యల పరిష్కారం, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు, శిక్షణా కార్యక్రమాలు, సోలార్ కరెంటు బోర్లు, గురుకులాల్లో అడ్మిషన్లు, ఒంటరి మహిళ/వితంతు పెన్షన్లు, కల్యాణ లక్ష్మి ప్రోత్సాహకాలు, గురుకులాల్లో సీఆర్టీ ఉద్యోగాలు, దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్థిక సహాయం, ఉన్నత విద్యకు ఆర్థిక భృతి వంటి వివిధ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, గురుకులం ఆర్సీఓ అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఏఓ సున్నం రాంబాబు, ఎస్ఓ భాస్కర్, ఏపీఓ పవర్ వేణు, డీటీఆర్ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, పీవీటీజీ అధికారి రాజారావు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనసూయతో పాటు ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ గుంతను పూడ్చండి & మహాప్రభో

పాల్వంచ కలెక్టరేట్, ఆగస్టు 11, ప్రజాజ్యోతి: పాల్వంచ మండలంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద జాతీయ రహదారిపై ఉన్న కల్వర్టు సమీపంలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇది వాహనదారులకు ప్రమాదకరంగా మారింది.




అధికారులు తాత్కాలికంగా బారికేడ్లు ఏర్పాటు చేసి తమ పని అయిపోయిందని భావించారు. అయితే, నిత్యం రద్దీగా ఉండే ఈ జాతీయ రహదారిపై ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, మరమ్మతులు చేపట్టి ఈ గుంతను పూడ్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ఈ సమస్యపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని వారు చెబుతున్నారు. అధికారులు త్వరగా చర్యలు తీసుకోకపోతే, పెద్ద ప్రమాదాలు జరగడం ఖాయమని హెచ్చరిస్తున్నారు. జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ (%చీనాా×%) ఈ విషయంపై దృష్టి సారించి తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా ఈ సమస్యపై చొరవ తీసుకుని, అధికారులపై ఒత్తిడి తేవాలని కోరుతున్నారు. ఈ గుంత కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

## హర్ ఘర్ తిరంగా

చర్ల , ఆగస్టు 11:(ప్రజా జ్యోతి): చర్ల మండలంలో సోమవారం భారతీయ జనతా పార్టీ చర్ల మండల శాఖా కార్యాలయం లో హర్ ఘర్ తిరంగా అనే మండల స్థాయి కార్యశాల జరిగింది. జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీ%శీ% అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ పాల్గొన్నారు.గునూరి రమణ ఈ సందర్భగా మాట్లాడుతూ హర్



ఘర్ తిరంగా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో దేశభక్తి జాతీయ భావాలు పెంపొందించాలని ఆయన కోరారు. అదేవిధంగా సోమవారం నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేసే కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.బీజేపీ పార్టీ జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి గ్రామ కమిటీలు బూతు కమిటీల ద్వారా విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కార్యదర్శి ముత్తారపు శ్రీనివాస్ ,చింతూరు విశ్వనాథ్, బందా మధు, వెంబడి హరినాథ్, కుప్పా మాధవ రావు,గంజి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి ఇస్తున్నాం.. మాకు భద్రత కల్పించండి.

**ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్.**

సత్తుపల్లి ఆగస్టు11(ప్రజా జ్యోతి). స్థానిక సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి ఉద్యోగులు నివసిస్తున్న పి.వి.ఎన్ కాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్నందున కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ కు వినతిపత్రం సోమవారం ఇచ్చినారు. సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో సత్తుపల్లి నుండి అత్యధిక బొగ్గు, ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని,ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు నివసిస్తున్న కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని కోరుతూ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండడంవల్ల వరుసగా దొంగతనాలు జరుగుతున్నందున,కాలనీ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని యాజమాన్యం కాలనీలో భద్రతా నిమిత్తం చెక్ పోస్ట్ లు నిర్మించి సెక్యూరిటీ గార్డ్ ని నియమించాలని , కాలనీ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , కాలనీ ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని , ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ ఏర్పాటు చేయాలని , సోలార్ ఫెన్సింగ్ తో పాటు



సైరన్ మోగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో క్వార్టర్స్ మెయిన్ డోర్స్ కు సెంట్రల్ లాకులు అమర్చాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ సానుకూలంగా స్పందించి తమపై అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్,రామారావు ( ఫిట్ సెక్రటరీ,జె.వి.ఆర్ ఓసి ) బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి ) నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ,జే.వి.ఆర్ సి.హెచ్.పి ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్, నాయకులు రషీద్,రఫీ, దావుద్,సదానందం,పొట్టి కిరణ్,శ్రీధర్,వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య,రాజేందర్, సదానందం,మురళి, హఫీజ్, కలవల శ్రీనివాస్,కట్ట కృష్ణ, రవి కాంత్,రామంచి రాజయ్య,కే.రవి ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ అదనపు కలెక్టర్ లు

**డీ.ఈ.ఈ.టి. పై యువతకు అవగాహన కల్పించాలి**

**నూతన రోడ్డు నిర్మాణ సమయంలో మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతినకుండా జాగ్రత్తలు**

**డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణపై జిల్లా అధికారులకు వివరించిన అదనపు కలెక్టర్లు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ఉద్యోగార్థులు,ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ పని చేస్తుందని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లు అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణపై సంబంధిత అధికారులకు వివరించి తమ శాఖ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫార్మ్ , యాప్ పని తీరు పై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ యాప్ ను నిరుద్యోగులు డౌన్ లోడ్ చేసుకుని తమ రెజ్యూమ్ అప్ లోడ్ చేస్తే, మార్కెట్ లో వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉన్న ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా డీ.ఈ.ఈ.టి పని చేస్తుందని అన్నారు.డీ.ఈ.ఈ.టి. యాప్ ద్వారా ఇంటర్న్ షిప్, అప్రెంటిస్ షిప్ వివరాలు, నైపుణ్య శిక్షణ సంస్థ వివరాలను, జాబ్ మేళా వివరాలు సమాచారం రెగ్యులర్ గా అందిస్తుందని అన్నారు.డీ.ఈ.ఈ.టీ పోర్టల్ పై ప్రజలలో, యువతలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లాలోని




విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఈ పోర్టల్ తెలిసేలా చూడాలని అన్నారు.అనంతరం డిఈఈటి గోడ పత్రికను ఆవిష్కరించారు.రోడ్డు నిర్మాణ సమయంలో అధికారులు జాయింట్ సర్వే చేయాలి.ఆర్ అండ్ బీ,ఎన్.హెచ్,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలో చేపట్టే రోడ్డు నిర్మాణ పనుల వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బ తినకుండా చూడాలని అన్నారు. నూతన రోడ్ల మంజూరు సమయంలో త్రాగునీటి పైప్ లైన్ తరలింపు పనులకు అంచనాలు రోడ్డు నిర్మాణ వ్యయంలో పెట్టాలని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు జాయింట్ గా తనిఖీ నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఆగస్టు 14 నుంచి 17 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం**
- **ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి



ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు.ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు.వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని,ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.వైరా మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకు చెందిన డి.రాంబాబు ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్నానని,తమకు ఇంటి నెంబర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర లేడీస్ హస్టల్ నందు నివాసం ఉంటున్న డి. వెంకటమ్మ తన భర్త కలెక్టర్ కార్యాలయంలో స్వీపర్ గా పని చేసేవారని, 2023 సంవత్సరంలో మరణించారని, తన భర్త రికార్డులు పరిశీలించి స్వీపర్ గా పని చేసినట్లు ధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామంలోని హైస్కూల్ నందు స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు తనను ఎటువంటి కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారని తనకు మళ్ళీ స్వీపర్ గా అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మాంగ్య తమ సర్వే నెంబర్ 189/2/1 లో ఉన్న వ్యవసాయ భూమి తన పేరు మీద పట్టా చేయలేదని, తన పేరు మీద పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకు చిన్న వయస్సులో పోలియో రావడం వలన వంద శాతం శారీరక వైకల్యం ఉందని, తనకు సొంత ఇళ్ళు లేదని, 70 గజాల భూమి ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రఘునాధపాలెం మండలం పువ్వాడనగర్ కు చెందిన షేక్ బీబమ్మ, కట్ట మోహన్ దుర్గా, నల్ల నీలవేణి తమ గ్రామంలో 129 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, 126 మంజూరు పత్రాలు పంపిణీ చేశారని, తమ 3 పేర్లు జాబితాలో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు మంజూరు పత్రాలు అందించలేదని, తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించాలని కోరగా, ఎంపిడిఓ కు రాస్తూ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్.సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి రూ..5లక్షలు విరాళం.

సత్తుపల్లి ఆగస్టు11(ప్రజా జ్యోతి). పట్టణ శివారులో జె.వి.ఆర్ పార్కు ఎదురుగా గల శ్రీ హరిహరాత్మక అయ్యప్ప స్వామి దేవాలయానికి గర్భాలయ



దాతగా బెంగళూరుకు చెందిన శ్రీ వాసవి కన్స్ట్రక్షన్ అధినేత గాదంశెట్టి నాగరాజు సోమవారం రూ..5 లక్షల రూపాయల చెక్కులు విరాళంగా అందజేశారు. ఉదయం గణపతి హెూమం, అయ్యప్ప స్వామి అభిషేకం, అర్చన కార్యక్రమాలు ఆయన పాల్గొన్నారు. చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాస్ రావు లకు అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురేష్, ఆచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నులిపురుగులను మాత్రలతోనివారిద్దాం -ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

జూలూరుపాడు, ఆగస్టు 11(ప్రజా జ్యోతి ) జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో పిల్లలకు నులిపురుగుల మాత్రలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ హాజరయ్యారు కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు డాక్టర్లు స్కూల్ హెడ్మాస్టర్ ఘనస్వాగతం పలికారు, పిల్లలు బ్యాండ్ మేళ్ళం తో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ,19 సంవత్సరాల లో పిల్లలు రక్తహీనతతో బాధపడుతూ బుద్ధి మాంద్యం ఏర్పడుతుందని అందుకు ప్రభుత్వం పిల్లల్లో రక్తహీనతను నివారించేందుకు





ఆరోగ్యవంతమైన యువతి యువకులుగా తయారు చేసేందుకు ఏకకాలంలో నులిపురుగులను దేహాల నుంచి బయటికి పంపేందుకు ప్రతి ఒక్కరికి ఏకకాలంలో నులిపురుగుల మాత్రలు ఇచ్చేందుకు కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు నులిపురుగుల మాత్రలను మింగి రక్తహీనతను తగ్గించుకొని తద్వారా ఆరోగ్యవంతమైన యువభారత్ ను తయారు చేసుకోవాలని సూచించారు అనంతరం డాక్టర్ వెంకటేశ్వర్లు నులిపురుగుల మాత్రలష్టాలపై వివరించారు.కార్యక్రమంలో నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి. సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి,ఎంఈఓ జుంకీలాల్, మాలొత్ మంగీలాల్ నాయక్, దద్దుకూరు మధుసూదన్ రావు, చావా వెంకట రామారావు, రామిశెట్టి రాంబాబు, రోకటి సురేష్, వేల్పుల నరసింహారావు, చౌడం నరసింహారావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్ లక్ష్మీనరసయ్య, రామ్ శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి లో రూ. 22 లక్షల విలువైన గంజాయి పట్టివేత

భద్రాచలం ,ఆగష్టు 11,ప్రజాజ్యోతి : ఒడిశా నుంచి హైదరాబాద్‌కు కారులో అక్రమంగా తరలిస్తున్న రూ. 22 లక్షల విలువైన 43 కేజీల గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనలో రాజస్థాన్‌కు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు చెందిన అద్దె కారులో ఒడిశాకు వెళ్లిన సురేందర్ సింగ్ (23), అక్కడ గంజాయిని కొనుగోలు చేసి తిరిగి హైదరాబాద్‌కు వస్తుండగా, భద్రాచలం ఇసుక స్టాండ్ సమీపంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందానికి పట్టుబడ్డాడు. పక్కా సమాచారం మేరకు ఎస్సై శ్రీధర్‌రావు నేతృత్వంలోని బృందం వాహనాల తనిఖీలు చేపట్టింది.

సురేందర్ సింగ్ స్వస్థలం రాజస్థాన్‌లోని రాజ్‌కోట్ అయినప్పటికీ, కొంతకాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇతను చాలా కాలంగా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు కూడా పోలీసులు తెలిపారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఎస్సై శ్రీధర్‌రావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎంఏ ఖరీమ్, జి. బాలు, కానిస్టేబుళ్లు వెంకట్, సుధీర్, హరీష్, వీరబాబు, ఉపేందర్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్ అభినందించారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.



## సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం..!

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి): సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) నూతన జిల్లా కమిటీ ఏర్పాటయిన సందర్భంగా జిల్లా





అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, బి. రాజు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు సోమవారం జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ ను సన్మానించి, మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. జర్నలిస్టులు నీతి, నిబద్ధతతో పని చేయాలని ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంపై జిల్లా అధ్యక్షుడు మాధవ రావు కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం నాయక్ ను టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ద్యారపోగు మన్యం, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు చీర్ల ఆంజనేయులు, నరసింహా రాజు, కోశాధికారి అరుణ్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, యూనియన్ జిల్లా నాయకులు నరేష్ గౌడ్, రంగస్వామి, వార్త శీను, వెంకటేష్ గౌడ్, ధనుష్, గోపాలకృష్ణ, దాచ హరీష్ కుమార్, ముంత రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పాతబస్తీలో కూలిన పురాతన ఇల్లు

హైదరాబాద్,ఆగస్ట్11(ప్రజాజ్యోతి): నగరంలో కురుస్తున్న వర్షాల కారణంగా పాతబస్తీలోని హుస్సేనీ ఆలం వద్ద వందేళ్లకు పైబడిన పురాతన ఇల్లు కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సీసీటీవీ కెమెరాలో ఇల్లు కూలిపోయిన దృశ్యాలు రికార్డయ్యాయి. ఆ ప్రాంతంలో వందేళ్లకు పైబడి శిథిలావాస్థకు చేరిన పురాతన ఇళ్లు మరికొన్ని ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. భవిష్యత్తులో అవి కూడా కూలిపోయే ప్రమాదం పొంచి ఉందని వారు భయాందోళన వ్యక్తం చేశారు. వాటిని కూల్చివేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణం కాపాడే సి.పి.ఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి): ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా మనుషులు







అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి విపత్కర పరిస్తితుల్లో ప్రాణాలు కాపాడగలిగే సి. పి.ఆర్. (కార్డియాక్ పల్మనరి రిసెక్రియేషన్) విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకొని అవసరం ఉన్నప్పుడు ప్రయోగించి సాటి మనిషి ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు డాక్టర్ రఘు సి.పి.ఆర్ పై నమూనా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.పి.ఆర్ చేసే విధానం భారత దేశంలో కేవలం 1-2 శాతం ప్రజలకు మాత్రమే అవగాహన ఉందని, అదే ఇతర దేశాల్లో 30 శాతం ప్రజలకు సి.పి.ఆర్. ఎలా చేయాలో శిక్షణ పొందుతారన్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడో ఒక చోట వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం, ఊపిరితిత్తులు పనిచేయకపోవడం వల్ల చనిపోతున్నారని, ఇలాంటి వారికి కొన్ని క్షణాల లోపు సి.పి.ఆర్ విధానం చేయడం వల్ల 85 శాతం తిరిగి బతికించే అవకాశం ఏర్పడుతుందన్నారు. నిత్యజీవితంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎవరికైన వచ్చి ఎవరైనా చూస్తే వెంటనే సి.పి.ఆర్ చేసి ఒక నిండు ప్రాణం కాపాడిన వారవుతారని, అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరు సి.పి.ఆర్ విధానాన్ని నేర్చుకోవాలని సూచించారు. దీనికోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విభాగం వారిగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విలేకరులు, ఇతర శాఖల సిబ్బందికి సైతం శిక్షణ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య అడిషనల్ ఎస్పీఆర్ వీరారెడ్డి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు, మహబూబ్ నగర్ వైద్య విభాగం నుండి డా. రఘు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం

### ఆరోగ్య పరిరక్షణ కు ఆల్బెండజోల్ మాత్రలు .. విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### పౌష్టికాహారం తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ( ప్రజాజ్యోతి) 11 ఆగస్టు : విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను



నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులను నిర్మూలించడం అత్యంత ప్రాధాన్యతని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల / కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేగుల్లో ఏర్పడే నులి పురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడ తారని వీటని నివారించేందుకు ప్రభుత్వం నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. జిల్లా లో 2,11,964 మంది విద్యార్థులకు మాత్రలను వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పిల్లల పొట్టల్లో నులి పురుగులు చేరితే రక్తహీనత, ఆకలి



మందగించడం, విరోచనాలు, బరువు తగ్గడం సమస్యలు లాంటివి ఎదురవుతాయని వీటిని నివారించేందుకు ఏడాది నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అపరిశుభ్రత వల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని... చేతి గోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వల్ల కడపు లో నులిపురుగులు తగ్గిపోతాయని వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనత నియంత్రణలోకి వస్తుందని. పోషకాహార అవసరాన్ని మెరుగుపరుస్తుదన్నారు. అనంతరం కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో వంటశాల, నిత్యవసర వస్తువులు కూరగాయ, నిల్వలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా బియ్యం, ఇతర వస్తువులు భద్రపరచడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అనిలా,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మాధురి, మలేరియా అధికారి నవ్య, ప్రోగ్రాం అధికారి హరిప్రసాద్, యూపీఎస్సీ డాక్టర్లు గౌతమ్ చారి, వినయ్ సుశీల్ , వినయ్ సుశీల్ బస్తీ దావకాన డాక్టర్లు. వంశి నారాయణ పారా మెడికల్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా నమోదుకు చివరి తేదీ ఆగస్ట్ 13

వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్ట్ 11

జూన్ 05-2025 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు మరియు కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన ఆర్వో ఎఫ్ ఆర్ పట్టు హెూల్డర్ల వివరాలు ఆధారంగా పాత మరియు కొత్త అర్హులైన రైతుల బీమా పునరుద్ధరణ-నమోదు జరుగుతుందని వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 వరకు) ఉన్నవారు మాత్రమే అర్హులు. నమోదు కోసం రైతు తప్పక తీసుకరావాల్సిన పత్రాలు రైతు ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక్,నామినీ ఆధార్ కార్డు,రైతు బీమా ఎన్రోల్మెంట్ ఫామ్ ఒరిజినల్ మరియు జీరాక్స్ కాపీలను తీసుకురావాలి. వీటితోపాటు రైతు తప్పక హాజరై సంతకం పెట్టాల్సి ఉంటుందఅన్నారు. భూమి కలిగి ఇంకా రైతు బీమా చేసుకొని రైతులు వెంటనే చేసుకోవాలి.

## వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

మొదటిపేజీ తరువాయి..

ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967